ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 03 సంచిక -112 | పేజీలు - 8 వెల - 03/- | ఆదివారం 9 ఆగస్టు 2026

# మహిళా రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో ముడిపెట్టొద్దు



**మూడేళ్లుగా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని ఎందుకు అమలు చేయలేదు?..**

**కేంద్రానికి రాహుల్ గాంధీ ప్రశ్న**

**మహిళా రిజర్వేషన్ బిల్లుపై రిజిజుకు రాహుల్ కౌంటర్**

**2023లోనే బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని వెల్లడి**

**2023 చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్**

**ఢిల్లీ ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కౌంటర్ ఇచ్చారు. 2023లోనే కాంగ్రెస్ పూర్తి మద్దతుతో బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని గుర్తుచేశారు. మూడేళ్ల గడిచినా చట్టాన్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.'పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా మీకంటే ఈ విషయం గురించి ఎవరికీ ఎక్కువగా తెలియదు. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లోనే కాంగ్రెస్ పూర్తి మద్దతుతో **మిగతా 2లో...**

# జలధార - జలహారతి ఇక నిరంతర కార్యక్రమం

## అధికారులతో సీఎం సమీక్ష సమావేశం

**జలధార - జలహారతి ఇక నిరంతర కార్యక్రమం**

**ఎల్‌నినోతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**సాగు,తాగునీటితో పాటు, పరిశ్రమలకు నీటి సరఫరా**

**పక్కా ప్రణాళికతో ముందుకు సాగాల్సిందే**

**అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**



**అమరావతి,ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
జలధార – జలహారతి ఇక నిరంతర కార్యక్రమమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. జలధార – జలహారతిపై సీఎం శనివారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు ప్రణాళికతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.**మిగతా 2లో...**

# గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొటాలి

**టీడీపీ యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం శిక్షణా తరగతులు**

**ప్రభుత్వ పథకాలు, మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచన**

**డీఎస్సీపై ప్రతిపక్షం చేసిన దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొన్నామని వెల్లడి**

**పార్టీలో క్రమశిక్షణ తప్పితే జీరో టాలరెన్స్ విధానం ఉంటుందని హెచ్చరిక**

**ప్రతి ఎన్నికలోనూ గతంలో కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్య నిర్దేశం**

**2లో.**



# ఎప్పటికప్పుడు నేర్చుకునేవారే విజయం సాధిస్తారు

**టెక్నాలజీతో ఉద్యోగాలు, పరిశ్రమలు మారుతున్నాయని మోదీవ్యాఖ్య**

**యువత నిర్ణయాలు 'వికసిత్ భారత్'పై ప్రభావం చూపుతాయని వెల్లడి**

**వచ్చే 30-35 ఏళ్లు యువతకు కీలకమని హితవు**

**పరిశోధన, కొత్త ఆలోచనల్లో అవకాశాలు పెరుగుతున్నాయని వెల్లడి**




**ఢిల్లీ ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
ప్రపంచం వేగంగా మారుతోంది.. టెక్నాలజీతో పాటు ఉద్యోగాలు, పరిశ్రమలు కూడా కొత్త రూపం దాలుస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ ప్రయాణంలో ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ ఉండేవారే భవిష్యత్తులో విజయం సాధిస్తారని అన్నారు.ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో శనివారం మోదీ ప్రసంగించారు. ప్రపంచంలో వ్యూహాత్మక మార్పులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. టెక్నాలజీ అభివృద్ధి ఈ మార్పులకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. రాబోయే 20–30 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందో కచ్చితంగా**మిగతా 2లో...**

# నేడు,రేపు హైదరాబాద్ బోనాలు

## పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్,ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
:హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాలు ఆగస్టు 9, 10 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. లాల్ దర్వాజా, కార్వాన్ దర్బార్ మైసమ్మ, అంబర్‌పేట్ మహంకాళి, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు వెల్లడించారు. లాల్ దర్వాజా బోనాల నేపథ్యంలో పాతబస్తీలో ఆగస్టు 9వ తేదీన ఉదయం 6 గంటల నుంచి, 10వ తేదీన ఉదయం 9 **మిగతా 2లో...**

# 2028నాటికి ఎయిర్‌ట్యాక్సీలు

**కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై పరీక్షలు**

**విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**



**బెంగళూరుఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
2028 నాటికి దేశంలో ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని, ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై పరీక్షలు వచ్చే ఏడాది వేగవంతం కానున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. బెంగళూరులో సర్లా ఏవియేషన్ కొత్త ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవంలో రామ్మోహన్ నాయుడు మాట్లాడారు.ఎలక్ట్రిక్ వర్టికల్ టేక్–ఆఫ్ అండ్ ల్యాండింగ్ విమానాలు బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి రద్దీగా **మిగతా 2లో...**

# సాగునీటి ప్రాజెక్టులకు 5వేల కోట్లు

**పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యం**

**తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్,ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, ఆర్ఆర్ కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను **2లో...**

# వివేకా హత్య కేసులో న్యాయం కోసం రాష్ట్రపతికి కుమార్తె సునీత లేఖ

**ఏడేళ్లు దాటినా పూర్తిస్థాయి న్యాయం జరగలేదని ఆవేదన**

**హత్య వెనుక భారీ కుట్ర, మనీ ట్రయల్‌పై సమగ్ర విచారణకు విజ్ఞప్తి**

**హత్య వార్త జగన్‌కు ముందుగా ఎలా తెలిసిందో తేల్చాలని అభ్యర్థన**

**ప్రధాని, ఏపీ, తెలంగాణ సీఎంలకు కూడా లేఖ ప్రతులు**



**ఢిల్లీ ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఆయన కుమార్తె డాక్టర్ వైఎస్ సునీతా రెడ్డి, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. తన తండ్రి హత్యకు గురై ఏడేళ్లకు పైగా గడిచినా తమ కుటుంబానికి**మిగతా 2లో...**

# శ్రీశైలానికి పోటెత్తిన వరద..

**నిండుకుండలా మారుతున్న జలాశయం**

**కృష్ణానది నుంచి శ్రీశైలానికి భారీగా వరద నీరు**

**875 అడుగులకు చేరువలో జలాశయం నీటిమట్టం**

**ప్రస్తుత నీటి నిల్వ 162 టీఎంసీలు, పూర్తి సామర్థ్యానికి 10 అడుగుల దూరం**

**రెండు రాష్ట్రాల పవర్‌హౌస్‌లలో మొదలైన విద్యుదుత్పత్తి**

**నాగార్జున సాగర్‌కు కొనసాగుతున్న నీటి విడుదల**



**శ్రీశైలం ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
కృష్ణా నది ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో శ్రీశైలం జలాశయం నిండుకుండను తలపిస్తోంది. ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతుండటంతో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. శుక్రవారం రాత్రి 9 గంటల సమయానికి జూరాల ప్రాజెక్టు **మిగతా 2లో...**



# ప్రభుత్వానికి మద్దతుగా కర్నూలులో డీఎస్సీ విజేతల భారీ ర్యాలీ

**కర్నూలులో 'ఆత్మగౌరవ ర్యాలీ' నిర్వహించిన నూతన ఉపాధ్యాయులు**

**తమ నియామకాలపై దుష్ప్రచారాన్ని ఖండించిన ఉపాధ్యాయ సంఘాలు**

**ప్రతిభతోనే ఉద్యోగాలు సాధించామని, లంచాలు ఇవ్వలేదని స్పష్టీకరణ**

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రదర్శన**

**కర్నూలు ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
మెగా డీఎస్సీ 2025 నియామకాలపై వైసీపీ వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ, తమ ఆత్మగౌరవాన్ని చాటుకునేందుకు నూతన ఉపాధ్యాయులు రోడ్డెక్కారు. కర్నూలు నగరంలో శనివారం 'ఆత్మగౌరవ ర్యాలీ' పేరుతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన నూతనఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.**మిగతా 2లో...**

# జలధార - జలహారతి ఇక నిరంతర కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి

నీటి లభ్యత తగ్గినా పరిశ్రమలకు అవసరమైన నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నీటి పొదుపు, వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ ఏడాది సాధారణం కంటే 39 శాతం తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జూన్ నుంచి డిసెంబర్‌లో సాధారణ వర్షపాతం 867 మిల్లిమీటర్లుగా ఉందని వెల్లడించారు. కాగా.. ప్రస్తుతం 525 మిల్లిమీటర్లు మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఆగస్టులో 56 శాతం లోటు వర్షపాతం ఉండే అవకాశం ఉందని తెలిపారు. రిజర్వాయర్ల నీటి నిల్వలపైనా ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశాలు ఉన్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. ఏపీలోని వివిధ బేసిన్లలో ప్రస్తుతం 563.05 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. గతేడాది ఇదే సమయానికి 825.67 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. ఆగస్టు నుంచి భూగర్భ జలమట్టాలు మరింత పడిపోయే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తాగునీటి నిల్వలు, సరఫరాపై పక్కా ప్రణాళిక రూపొందించాలని సీఎం మార్గనిర్దేశర చేశారు. వెలుగోడు, గోరకల్లు, అవుకు, జీడిపల్లి, చెర్లోపల్లి రిజర్వాయర్లలో తాగునీటిని నిల్వ చేయాలని సూచించారు.

నాగార్జునసాగర్ కాలువల ద్వారా వివిధ జిల్లాలకు తాగునీటి కేటాయింపులు సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. అందుబాటులోకి వచ్చిన నీటిని ఒడిసి పట్టుకోవాలని సూచించారు. ఆయా ప్రాజెక్టుల్లోకి వస్తున్న నీటిని సమర్థంగా వినియోగించి రిజర్వాయర్లు నింపాలని మార్గనిర్దేశర చేశారు. తాగునీటి వసతి లేని ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ట్యాంకర్లను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ సాగులో ఉన్న పంటలను కాపాడాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని ప్రాధాన్యం మేరకు వినియోగించాలని మార్గనిర్దేశర చేశారు. తక్కువ నీటి వినియోగంతో సాగు చేసే పంటలను భవిష్యత్తులో ప్రోత్సహించాలని సూచించారు. వర్షాభావంతో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పశువులకు మేత, నీటి లభ్యతను ముందుగానే నిర్ధారించాలని పేర్కొన్నారు. అవసరమైన ప్రాంతాల్లో గోకులాలను సిద్ధం చేయాలని సూచించారు. పశు సంపద రక్షణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. నీటి వనరుల సంరక్షణ నిరంతరం కొనసాగాలని సీఎం తెలిపారు. చాలాకాలంగా నీటి లభ్యత లేని చెరువులు, కాల్వలను గుర్తించి నీరు అందించాలని సూచించారు. అదనపు నీరు ఉన్న ప్రాంతాల నుంచి కొరత ఉన్న ప్రాంతాలకు మైక్రో బేసిన్ అనుసంధాన అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. జలధార - జలహారతి కింద 82,865 పనులు గుర్తించామని.. 79,826 పనులు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. జలధార - జలహారతి కింద రూ.3,409.35 కోట్ల పనులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. చెరువులు, ఫీడర్ ఛానళ్లు, ఫార్మ్ పాండ్లు, ట్రెంచ్‌ల తవ్వకం పనులు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ముందస్తు ప్రణాళికతో పనిచేస్తే భవిష్యత్తు నీటి సమస్యలను సమర్థంగా ఎదుర్కొవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొటాలి

**అమరావతి,ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" అని స్పష్టం చేశారు.
ఇటీవల డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని, అయితే దానికి ప్రభుత్వం గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగిందని గుర్తుచేశారు. "పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పుడు అదే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లే గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళనలు చేపట్టారు" అని చంద్రబాబు వివరించారు.
ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి వాస్తవాలు ప్రజల ముందు ఉంచితే, కుట్రలను వారే ఛేదిస్తారని అన్నారు. దీనికి కర్నూల్‌లో టీచర్లు గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనే నిదర్శనమని తెలిపారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షేమం-అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.
పార్టీ క్రమశిక్షణపై మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు అందరికీ పార్టీనే సుప్రీం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో 'జీరో టాలరెన్స్' పాటిస్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని అన్నారు.
గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా, ప్రతి బూత్‌లోనూ గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై ప్రభావం చూపుతుందని, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జ్‌లకు, మండల అధ్యక్షులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వానికి మద్దతుగా కర్నూలులో డీఎస్సీ విజేతల భారీ ర్యాలీ

మొదటిపేజీ తరువాయి





కర్నూలు నగరంలోని చారిత్రాత్మక కొండారెడ్డి బురుజు వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ, జిల్లా పరిషత్ కార్యాలయం వరకు కొనసాగింది. ఉపాధ్యాయుల హక్కులు, పారదర్శక నియామకాలకు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాలు ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. "థ్యాంక్యూ సీఎం సార్.. థ్యాంక్యూ లోకేశ్ సార్" అంటూ నినాదాలు చేస్తూ, తమ నియామకాలకు కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చిత్రాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తాము ఎన్నో ఏళ్లుగా కష్టపడి చదివి, పూర్తి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు సాధించామని స్పష్టం చేశారు. తమ నియామక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, తాము ఎవరికీ లంచాలు ఇచ్చి ఉద్యోగాలు పొందలేదని అన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ తమపై, ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని, ఈ అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.
మెగా డీఎస్సీ 2025 నియామకాలలో స్పోర్ట్స్ కోటా, పేపర్ లీక్ అంటూ వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలని, విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే, నియామక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేదని ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పలుమార్లు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, తమ నియామకాలపై జరుగుతున్న కుట్రలను ఖండిస్తూ ఉపాధ్యాయులు స్వయంగా ర్యాలీ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.



# 2028నాటికి ఎయిర్‌ట్యాక్సీలు

మొదటిపేజీ తరువాయి

ఉండే మహానగరాలకు కొత్త రవాణా మార్గాన్ని అందించగలవని అన్నారు. బెంగళూరులోనే కాకుండా, ముంబై, ఢిల్లీలలో కూడా వీటికి చాలా అవసరం ఉందని ఆయన చెప్పారు. 2028 నాటికి దేశంలో ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీలను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఎలక్ట్రిక్ వర్టికల్ టేక్-ఆఫ్ అండ్ ల్యాండింగ్ సాంకేతికత ద్వారా బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి మహానగరాల్లో ట్రాఫిక్ సమస్య భారీగా తగ్గుతుందని మంత్రి తెలిపారు. గంటన్నర నుంచి రెండు గంటలు పట్టే ప్రయాణ సమయం కేవలం 20 నుంచి 30 నిమిషాలకు తగ్గుతుందని స్పష్టం చేశారు.
'సర్లా ఏవియేషన్' కంపెనీకి డిజైన్ ఆర్గనైజేషన్ అప్రూవల్ ను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ మంజూరు చేసిందని, నిబంధనలు, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా వచ్చే ఏడాది పూర్తిస్థాయి టెస్టింగ్ ఫేజ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఎయిర్ ట్యాక్సీ ప్రత్యేకతలు ముఖ్యంగా ఇది పైలట్‌తో పాటు ఆరుగురు ప్రయాణికులను తీసుకెళ్లగలదు. ఇందులో మొత్తం 7 ఎలక్ట్రిక్ మోటార్లు ఉంటాయి (6 టేకాఫ్ కోసం, 1 ముందుకు వెళ్లేందుకు) ఇది ప్యూర్ ఎలక్ట్రిక్ ఆధారిత విమానం అయినప్పటికీ, అవసరమైతే గాల్లోనే బ్యాటరీ ఛార్జ్ చేసుకునేలా టర్బో-జెనరేటర్ అమర్చే వెసులుబాటు కూడా దీని డిజైన్‌లో ఉంది. స్వదేశీ తయారీ కావడంతో తక్కువ ధర: విమానయాన పరికరాలు (అవియోనిక్స్) మినహా మిగిలిన విడిభాగాలన్నీ భారత్‌లోనే తయారు కానున్నందున ప్రయాణ ధరలు సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. నిఖిల్ కామత్ (జెరోధా), బిన్నీ బన్సాల్ (ఫ్లిప్‌కార్ట్) వంటి దిగ్గజాల మద్దతు ఉన్న ఈ స్టార్టప్‌తో ఇప్పటికే బెంగళూరు ఎయిర్‌పోర్ట్ శంషాబాద్/లాస్ట్ మైల్ కనెక్టివిటీ కోసం, మణిపాల్ హాస్పిటల్స్ ఎయిర్ అంబులెన్స్ సేవల కోసం ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సాంకేతికత అందుబాటులోకి వస్తే నగర ప్రయాణాలే కాకుండా ఎయిర్ అంబులెన్స్, అత్యవసర వైద్య రవాణా, కార్గో సేవల రంగంలో భారత్ సరికొత్త రికార్డు సృష్టించడమే కాక విదేశాలకు కూడా విమానాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటుందని కేంద్ర మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీశైలానికి పోటెత్తిన వరద..

మొదటిపేజీ తరువాయి

నుంచి 2,57,059 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయగా, శ్రీశైలం జలాశయానికి 2,11,331 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం అది 874.70 అడుగులకు చేరుకుంది. జలాశయం పూర్తిస్థాయిలో నిండటానికి మరో 10 అడుగుల మేర నీరు చేరాల్సి ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 162.81 టీఎంసీల నీరు నిల్వ ఉంది. రానున్న రెండు, మూడు రోజుల్లో నీటి నిల్వ 200 టీఎంసీలను దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు సుమారు 2 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని వెల్లడించారు.
భారీగా వరద నీరు వస్తుండటంతో అధికారులు జలవిద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. తెలంగాణ పరిధిలోని ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో 21,189 క్యూసెక్కుల నీటిని వినియోగించి 7.319 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ పరిధిలోని కుడిగట్టు కేంద్రంలో 9,603 క్యూసెక్కుల నీటితో 1.684 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. విద్యుదుత్పత్తి అనంతరం 30,792 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. వీటితో పాటు వెలిగోడుకు 4,000 క్యూసెక్కులు విడుదల చేయగా, శనివారం గోరకల్లు జలాశయానికి మరో 4,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు.



## ఎప్పటికప్పుడు నేర్చుకునేవారే విజయం సాధిస్తారు

మొదటిపేజీ తరువాయి



చెప్పలేమన్నారు. అయితే మార్పులు సవాళ్లతో పాటు కొత్త అవకాశాలను కూడా తీసుకొస్తాయని తెలిపారు.
ప్రస్తుత తరం యువతకు ప్రత్యేక బాధ్యత ఉందని మోదీ అన్నారు. వచ్చే 30-35 ఏళ్లలో వారు తీసుకునే నిర్ణయాలు 'వికసిత్ భారత్' ప్రయాణంపై ప్రభావం చూపుతాయని చెప్పారు. తాము తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఎలా ఉపయోగపడుతుందో యువత ఆలోచించాలని సూచించారు. పరిశోధన, కొత్త ఆలోచనల్లోనూ యువతకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని మోదీ చెప్పారు. ప్రధానమంత్రి రీసెర్చ్ ఫెలోషిప్, రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ పథకం ద్వారా యువ పరిశోధకులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ పరిశోధనా సంస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. పరిశోధన రంగానికి రూ.1 లక్ష కోట్ల వరకు నిధులు సమకూరుస్తున్నట్లు వెల్లడించారు. 'వన్ నేషన్.. వన్ సబ్‌స్క్రిప్షన్' ద్వారా ప్రముఖ అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ దేశంలోని చిన్న పట్టణాలకూ అదనపు ఖర్చు లేకుండా అందుతున్నాయని మోదీ తెలిపారు. ఐఐటీ ఢిల్లీలో 3,000 మందికి పైగా విద్యార్థులకు పట్టాలు అందించారు. ఇందులో 587 మంది పీహెచ్‌డీ విద్యార్థులు ఉన్నారు. అదే కార్యక్రమంలో ఐఐటీ ఢిల్లీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరమ్ ప్రజ్ఞ' ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ సదుపాయాన్ని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇది ఏఐ, డేటా సైన్స్, ఆధునిక కంప్యూటింగ్, పరిశోధనకు ఉపయోగపడనుంది.

# వివేకా హత్య కేసులో న్యాయం కోసం రాష్ట్రపతికి కుమార్తె సునీత లేఖ

మొదటిపేజీ తరువాయి

ఇంతవరకు పూర్తి న్యాయం జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా హత్య వెనుక కచ్చితంగా పెద్ద కుట్ర ఉందని ఉద్ఘాటించారు. కేసు దర్యాప్తులో వెలుగు చూడని అనేక కీలక అంశాలను వెలికితీయాలని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆమె తన లేఖలో కోరారు.
ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు జరిగిన సీబీఐ దర్యాప్తు, తదనంతర పరిణామాలను సునీత తన లేఖలో రాష్ట్రపతికి వివరించారు. హత్య జరిగి ఇన్నేళ్లయినా నేటికీ హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకోలేకపోవడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. హత్య వెనుక ఉన్న పెద్ద కుట్రను, కోట్లాది రూపాయల ఆర్థిక లావాదేవీల కోణాన్ని సమగ్రంగా విచారించాలని డిమాండ్ చేశారు. దర్యాప్తులో కొన్ని కీలకమైన అంశాలు అపరిష్కృతంగానే మిగిలిపోయాయని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు దిశ, ఈనాడు పత్రికలు కథనాలు ప్రచురించాయి. ముఖ్యంగా, వివేకా హత్య వార్త బయటకు రాకముందే అప్పటి ప్రతిపక్ష నేత జగన్ కు ఎలా తెలిసిందనే అంశాన్ని లోతుగా దర్యాప్తు చేయాలని సునీత కోరారు. ఈ విషయంలో జగన్ పాత్రపై విచారణ జరపాల్సి ఉందని 2023 మే 25న సీబీఐ స్వయంగా హైకోర్టులో దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌ను ఆమె తన లేఖలో ఉటంకించారు. ఈ కీలక అంశాన్ని ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను (సిట్) ఏర్పాటు చేసినా, ఆ తర్వాత సీబీఐ నాలుగు చార్జిషీట్లు దాఖలు చేసినా, కేసులో లోతైన దర్యాప్తు జరగలేదనే భావనను ఆమె వ్యక్తం చేశారు. తాను న్యాయస్థానాల విచారణలో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని, దర్యాప్తులో ఇప్పటివరకు బయటకు రాని వాస్తవాలను వెలికితీయాలన్నదే తన ఉద్దేశమని సునీత స్పష్టం చేశారు. ఈ కేసు దర్యాప్తును డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ) లేదా కేంద్ర హోం మంత్రిత్వ శాఖలోని అధికారికి బదిలీ చేయాలని అభ్యర్థించారు. నిర్ణీత కాలపరిమితిలో దర్యాప్తును సంతృప్తికరంగా ముగించి, వాస్తవాలను నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతితో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం, న్యాయ శాఖ మంత్రులు, ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డిలకు కూడా ఆమె ఈ లేఖ ప్రతులను పంపారు. ఏడేళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్నామని, ఇకనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు సునీత తన లేఖలో పేర్కొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులకు 5వేల కోట్లు

మొదటిపేజీ తరువాయి

పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు. 2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణెళి లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.
-----

# మహిళా రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో ముడిపెట్టొద్దు

మొదటిపేజీ తరువాయి

ఏకగ్రీవంగా ఆమోదం పొందింది' అని రాహుల్‌గాంధీ 'ఎక్స్'లో పేర్కొన్నారు.
మహిళా రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో ఎందుకు ముడిపెడుతున్నారని ప్రశ్నించారు. 2023లో ఆమోదించిన చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని స్పష్టం చేశారు.
మహిళలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను చెప్పగలగాలని రాహుల్ ఇటీవల వ్యాఖ్యానించారు. మహిళల సాధికారత రాజకీయాలు, వ్యాపారానికి మాత్రమే పరిమితం కావొద్దని అన్నారు. ఇళ్లు, కుటుంబాలు, బహిరంగ ప్రదేశాల్లోనూ మహిళలకు స్వేచ్ఛ ఉండాలని చెప్పారు. దీనిపై రిజిజు స్పందిస్తూ.. కాంగ్రెస్ వైఖరిలో మార్పు కనిపిస్తోందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ బేషరతుగా మద్దతు ఇవ్వాలని కోరారు. 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించేలా రూపొందించారు. అయితే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే ఈ రిజర్వేషన్లు అమల్లోకి రానున్నాయి. మహిళా రిజర్వేషన్ల అమలును వేగవంతం చేయాలంటూ 2026 ఏప్రిల్‌లో రాజ్యాంగ 131వ సవరణ బిల్లును తీసుకొచ్చారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ముందుగానే డీలిమిటేషన్ చేపట్టాలని ఇందులో ప్రతిపాదించారు. అయితే లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ రాకపోవడంతో బిల్లు ఆమోదం పొందలేదు.

# నేడు,రేపు హైదరాబాద్ బోనాలు

మొదటిపేజీ తరువాయి

గంటల నుంచి ఊరేగింపు ముగిసే వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. మదీనా ఎక్స్ రోడ్డు నుంచి ఇంజిన్ బౌలి (చార్మినార్, నాగుల్ చింతా మీదుగా) రహదారి బోనాల ఊరేగింపు పూర్తయ్యే వరకు పూర్తిస్థాయిలో ఈ రోడ్డును మూసివేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వివరించారు. ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలకు చార్మినార్, ఫలక్‌నుమా వైపు నో ఎంట్రీ ఉంటుందని తెలిపారు. వాహనదారులను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించినట్లు వెల్లడించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ బోనాల సందర్భంగా ఆగస్టు 8వ తేదీ రాత్రి 9 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ ఉదయం వరకు పురానాపూల్, జియాగూడ, టప్పాచబుత్రా పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. అంబర్‌పేట్ మహంకాళి ఆలయం వద్ద ఆగస్టు 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ మధ్యాహ్నం 12గంటల వరకు మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. బస్సులు, భారీ వాహనాలు అంబర్‌పేట్ ÷÷-లఓల్గ÷వర్ మీదుగా వెళ్లాలని సూచించారు. చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయం వద్ద ఆగస్టు 9, 10వ తేదీల్లో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. సీతాఫల్‌మండి, పద్మారావు నగర్ వైపు వాహనాలను మళ్లిస్తున్నట్లు చెప్పారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మోదీ పుష్కర పాలనలో దేశం అస్తవ్యస్తం

## ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదు -సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 8)**
కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పుష్కర కాలం అధికారంలో ఉండి దేశంలోని అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసి దేశాన్ని అస్తవ్యస్తంగా మార్చిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య విమర్శించారు. "మార్పు కావాలి" అనే నినాదంతో సీపీఐ చేపట్టిన దేశవ్యాప్త ప్రచార పాదయాత్రలో భాగంగా మూడో రోజు కర్నూలు నగరంలోని 17వ వార్డులో పాదయాత్ర నిర్వహించారు.

ఏ క్యాంపు, చాణిక్యపురి కాలనీ, బుధవారంపేట, రాజీవ్ గృహకల్ప, సంజయ్ గాంధీనగర్ మీదుగా పాదయాత్ర సాగింది. సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి. మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పి. రామచంద్రయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. జగన్నాథం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కదానిని కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని ఆరోపించారు. 2014 ఎన్నికలకు ముందు 100 రోజుల్లో నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, రూపాయి విలువ పతనం



కాకుండా కాపాడుతామని హామీలు ఇచ్చారని గుర్తుచేశారు.

నల్లధనాన్ని వెనక్కి తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, బ్యాంకులకు భారీగా రుణాలు ఎగ్గొట్టిన నీరవ్ మోదీ, లలిత్ మోదీ, విజయ్ మాల్యా వంటి వారికి ప్రభుత్వం అండగా నిలిచిందని వారు విమర్శించారు.

గ్యాస్ ధరలు భారీగా పెరిగాయని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవనం దుర్భరంగా మారిందని పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని విమర్శించారు.దేశంలో రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగం, విద్యార్థుల సమస్యలు పెరుగుతున్నాయని వారు ఆరోపించారు. పరీక్షల నిర్వహణలోనూ కేంద్ర ప్రభుత్వం



విఫలమైందని విమర్శించారు.

ప్రజలకు న్యాయం చేయలేని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సీపీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 18న కలెక్టరేట్ల ముట్టడి, సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో సామాన్య ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కె. శ్రీనివాసులు, జి. చంద్రశేఖర్, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, బిసన్న, భద్రకుమార్, అన్వర్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు అభి, అశోక్, ఏఐవైఎఫ్ నగర నాయకులు కళాకార్, అఖిల్, ప్రజానాట్యమండలి కళాకారులు దప్పు మాణిక్యం, మధు, మల్లి, బద్రి తదితరులు పాల్గొన్నారు

# బహిరంగ ప్రదేశాల్లో 'బాటిల్ బిన్స్'

**ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లను రోడ్లపై పడేయకుండా ప్రజలు సహకరించాలి: కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 8)**
నగరంలోని 20 ప్రధాన బహిరంగ ప్రదేశాల్లో 'బాటిల్ బిన్స్' ఏర్పాటు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బాటిల్ బిన్స్‌ను ఆయన పరిశీలించారు.బస్టాండ్, రైల్వే స్టేషన్, నగరపాలక కార్యాలయం, బళ్లారి చౌరస్తా, కలెక్టరేట్, గుత్తి పెట్రోల్ బంక్, రాజ్ విహార్, కొండారెడ్డి బురుజు, సి.క్యాంపు సెంటర్, చెక్‌పోస్ట్ తదితర ప్రాంతాల్లో బాటిల్ బిన్స్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.వాటర్ బాటిళ్లు, కూల్‌డ్రింక్స్ తదితర ప్లాస్టిక్ బాటిళ్లను రోడ్లపై పడేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు గాలికి బాటిళ్లు రోడ్డుపైకి వచ్చి ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యను నివారించేందుకు బహిరంగ ప్రదేశాల్లో బాటిల్ బిన్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు ఖాళీ బాటిళ్లను బాటిల్ బిన్స్‌లోనే వేయడంతో పాటు నగర పరిశుభ్రతకు సహకరించాలని కోరారు.




**అన్న క్యాంటీన్ నిర్వాహకులపై అసహనం:**ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ చల్లా ఓబులేసు తనిఖీ చేశారు. భోజనశాల అపరిశుభ్రంగా ఉండటం, సిబ్బంది తరచూ శుభ్రత పాటించకపోవడంపై క్యాంటీన్ నిర్వాహకులపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.క్యాంటీన్ వెలుపల, అంతర్గత ప్రదేశాల్లో నిరంతరం పరిశుభ్రత పాటించాలని, సానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో సమన్వయం చేసుకుని పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పద్ధతి మార్చుకోకపోతే విధుల నుంచి తొలగిస్తామని నిర్వాహకులను హెచ్చరించారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, మల్లికార్జున, లోకేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రూపాల సంగమేశ్వర స్వామి దేవస్థానం
# నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేయాలి: ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 8)**
కర్నూలు మండలం దిన్నదేవరపాడు గ్రామం జగన్నాథ గట్టులోని శ్రీ రూపాల సంగమేశ్వర స్వామి దేవస్థానం నూతన చైర్మన్‌గా మధుసూదన్ ఆచారి, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ మధుసూదన్ ఆచారి, కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు, దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీమతి ఆది జమ్ములమ్మ, ఇన్‌స్పెక్టర్ రమేష్, కో-ఆర్డినేటర్ రాముడు, పంచాయతీ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, టీడీపీ నాయకులు మోహన్ రెడ్డి, సుబ్బయ్య, శ్రీధర్ రెడ్డి, జనసేన నాయకుడు లక్ష్మన్న, బీజేపీ నాయకుడు మోహన్ ఆచారి, కమిటీ సభ్యులు గిరీశ్వర్ రెడ్డి, శ్యామరావు, కామాక్షి, నాగార్జున, రాజశేఖర్, లలిత, మాదవి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పింఛన్‌తో ఆర్థిక భరోసా

**.. లబ్ధిదారుల జీవితాల్లో మార్పు**

**వికలాంగులకు నెలకు రు 6,000 పింఛన్,**

**ఉచిత బస్సు ప్రయాణం**




**ఎమ్మిగనూరు, ఆగష్టు, 8,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**పింఛన్ అందిందని చెప్పడం ఒక మాట అయితే.. ఆ పింఛన్ తమ జీవితానికి ఎలా అండగా నిలిచిందో లబ్ధిదారుల మాటల్లో వినడం నిజమైన సంతృప్తినిస్తుందని కూటమి నాయకులు పేర్కొన్నారు.

వికలాంగులకు నెలకు 6,000 పింఛన్ అందడంతో పాటు ఉచిత బస్సు ప్రయాణం వంటి సదుపాయాలు కల్పించడం ద్వారా వారికి ఆర్థికంగా, సామాజికంగా ఎంతో భరోసా లభిస్తోందని లబ్ధిదారులు చెబుతున్నారని తెలిపారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆర్థిక భరోసా కల్పిస్తూ స్వయం ఆధారితంగా జీవించేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.

# ఎమ్మిగనూరులో 'జన విశ్వరూపం' మూవీ షూటింగ్

**హీరో, హీరోయిన్లపై ప్రేమ సన్నివేశాల చిత్రీకరణ - ఆసక్తిగా తిలకించిన ప్రజలు**





**ఎమ్మిగనూరు, ఆగష్టు, 8,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**పట్టణంలోని ఎస్ఐసీ కార్యాలయం సమీపంలో 'జన విశ్వరూపం' సినిమా షూటింగ్ సందడి నెలకొంది. హీరో, హీరోయిన్లపై ప్రేమ సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి షూటింగ్‌ను ఆసక్తిగా తిలకించారు.డైరెక్టర్ మధు మాట్లాడుతూ ఏప్రిల్‌లోపు సినిమా షూటింగ్ పూర్తి చేసి, చివరి వారంలో చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. హీరో నిరీక్షన్ నందవరం మండలం గంగవరం గ్రామానికి,హీరో దర్శకుడు మధు కోసిగి ప్రాంతానికి చెందిన వారు కావడంతో స్థానికుల్లో ఈ సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది.

# ఆరోగ్యమే మహాభాగ్యం.. ప్రజా ఆరోగ్యమే లక్ష్యం

## యుజెఎఫ్ ఆధ్వర్యంలో అక్యుప్రెషర్ మెగా ఉచిత వైద్య శిబిరం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 8)**
"ఆరోగ్యమే మహాభాగ్యం.. ప్రజా ఆరోగ్యమే లక్ష్యం" అనే నినాదంతో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) ఆధ్వర్యంలో అక్యుప్రెషర్ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని కర్నూలు నగరంలోని కృష్ణానగర్ ప్రాంతంలో నిర్వహించారు. అక్యుప్రెషర్ హెల్త్ అడ్వైజర్ షేక్ ఖాసీం (నెల్లూరు), డాక్టర్ ఎం.ఎం.డి. ఖాసీం (కర్నూలు) సహకారంతో ఈ శిబిరం జరిగింది.

యుజెఎఫ్ వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు పి. యూసుఫ్ ఖాన్, వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో షేక్ ఖాసీం, డాక్టర్ ఎం.ఎం.డి. ఖాసీం మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, నిత్య వ్యాయామం, నడక, యోగా వంటి వాటిపై ప్రజలు దృష్టి సారించాలని సూచించారు.శరీరంలోని ప్రెషర్ పాయింట్లను గుర్తించి వాటిపై ఒత్తిడి కలిగించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే విధానాలపై అవగాహన కల్పించారు. గతంలో ప్రజలు ఎక్కువగా శారీరక శ్రమ చేయడం, నడక సాగించడం, ఇంటి పనులు స్వయంగా చేసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండేవారని తెలిపారు. ప్రస్తుత జీవన విధానంలో శారీరక శ్రమ తగ్గడం, ఎక్కువ సమయం కూర్చోవడం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం, నిద్ర వేళల్లో మార్పులు, ఫాస్ట్‌ఫుడ్ వంటి ఆహారపు అలవాట్లు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.

ప్రజలు ప్రతిరోజూ కొంత సమయాన్ని నడక, వ్యాయామం, యోగా వంటి శారీరక కార్యకలాపాలకు కేటాయించాలని సూచించారు. ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని, జీవనశైలిలో అవసరమైన మార్పులు చేసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా అక్యుప్రెషర్ విధానంలో ఉపయోగించే పరికరాలతో ప్రదర్శనలు నిర్వహించి, శరీరంలోని ప్రెషర్ పాయింట్లపై చికిత్సా విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. మందుల వినియోగంపై ప్రజలు వైద్యుల సలహా తీసుకోవాలని, ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నప్పుడు అర్హత కలిగిన వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు.ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని యుజెఎఫ్ ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు గిలిగిత్త విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు వి. విజయ్ కుమార్, కల్లూరు కార్యదర్శి లోకేష్, నాయకులు వై.వి. రెడ్డి, దామోదరం సంజీవయ్య, ఎన్.కె. మధు, పరమేష్, మాలిక్ బాషా, సురేష్, జర్నలిస్టులు శివ శంకర్, సుధాకర్, చాంద్ బాషా, మోహన్, రామకృష్ణ, జాకీర్ హుస్సేన్ తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వైద్య సేవల వివరాలకు:అక్యుప్రెషర్ ఆరోగ్య కేంద్రం, డాల్ఫిన్ బేకరీ ఎదురుగా, కృష్ణానగర్, కర్నూలు.

**సంప్రదించవలసిన నంబర్లు: 94407 38608, 80741 47472.**

# కుక్కల దాడిలో 8 మందికి గాయాలు

## వ్యాక్సిన్ కోసం ప్రభుత్వ వైద్యశాలకు పరుగులు .. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు



**ఎమ్మిగనూరు, ఆగష్టు, 8,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
పట్టణంలో వీధి కుక్కలు విజృంభించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తాజాగా కుక్కల దాడిలో 8 మంది గాయపడగా, వారిలో నలుగురు చిన్నారులు, నలుగురు పెద్దలు ఉన్నారు. పట్టణంలోని పెద్ద పార్కు, శివ సర్కిల్ ప్రాంతాల్లో ఈ ఘటనలు చోటుచేసుకున్నట్లు బాధితులు తెలిపారు.

కుక్కల దాడిలో గాయపడిన వారు యాంటీ రేబీస్ వ్యాక్సిన్ కోసం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. అయితే ఉదయం నుంచి సాయంత్రం వరకు వ్యాక్సిన్ కోసం నిరీక్షించాల్సి వచ్చిందని బాధితులు తెలిపారు. అనంతరం సాయంత్రం వైద్య సిబ్బంది వ్యాక్సిన్ వేసి పంపించారు.

### అధికారులకు ఫిర్యాదు

కుక్కల దాడికి గురైన బాధితులు స్థానిక పురపాలక సంఘం అధికారులకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని పలు పురవీధుల్లో పెద్ద సంఖ్యలో వీధి కుక్కలు సంచరిస్తున్నాయని, పిల్లలు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన చర్యలు కనిపించడం లేదని బాధితులు ఆరోపించారు. కుక్కల సంతతి నియంత్రణకు చేపడుతున్న చర్యలు క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

### మరెంత మందిపై దాడులు జరిగాయో?

కుక్కల దాడికి గురైన వారిలో అవగాహన ఉన్నవారు మాత్రమే వైద్యశాలకు వెళ్లి వ్యాక్సిన్ తీసుకుంటున్నారని, మరికొందరు నిర్లక్ష్యం చేస్తున్నారేమోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి మరింత విషమించకముందే సంబంధిత మున్సిపల్ అధికారులు వీధి కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





### బాధితుల ఆవేదన:

"పట్టణంలోని అనేక వీధుల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి. పిల్లలు, పెద్దలు, వాహనాలపై వెళ్లేవారి ప్రాణాలకు ముప్పుగా మారాయి. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుని ప్రజలకు రక్షణ కల్పించాలి" అని బాధితులు కోరారు.

# 85వ క్విట్ ఇండియా వేడుకలు

**ఆళ్లగడ్డ ఆగస్టు 8రిపబ్లిక్ న్యూస్**



భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో క్విట్ ఇండియా ఉద్యమం 84 సంవత్సరాలు పూర్తి చేసుకుని 85వ క్విట్ ఇండియా ఉద్యమ వేడుకలను పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అపుస్మా యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీ రామకృష్ణ, ఆవోప చీఫ్ కన్వీనర్ జి వెంకటసుబ్బయ్య,విశ్రాంతి ఉపాధ్యాయులు ప్రసాద్, రామ్నాథ్ రెడ్డి, గ్యాస్ పుల్లయ్య, శంకర్, బిసి హాస్టల్ విద్యార్థులు జాతీయ జెండాలతో పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాల అర్పించి భారత్ మాతాకీ జై మహాత్మా గాంధీజీ కి జై సర్దార్ వల్లభాయ్ కి జై నేతాజీ కి నెహ్రూ జి జై మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కి జై అరుణ ఆసిఫ్ అలీ ఉషా మెహతా సరోజినీ నాయుడు దుర్గాబాయి దేశ్ముఖ జై స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ నివాళులర్పించారు.ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ గాంధీజీ నాయకత్వంలో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో చిట్టి చివరి అతిపెద్ద ప్రజాపోరాటం గా పేరుగాంచింది క్విట్ ఇండియా ఉద్యమం.బ్రిటిష్ పాలనపై తీవ్ర వ్యతిరేకత బాట పొందిన ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమం. బ్రిటిష్ వారిని వెంటనే దేశాన్ని విడిచిపెట్టి వెళ్లవలసిందిగా కోరుతూ సాగిన ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమం. 1942 ఆగస్టు 8 తేదీన అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముంబై గోవాలియా ట్యాంక్ మైదానం వద్ద బహిరంగ సభలో మహాత్మా గాంధీజీ సందేశానిస్తూ డు ఆర్ డై, కరెంగే యా మరేంగే , చెయ్యండి లేదా చావండి అంటూ అహింసా మార్గంలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని జరపాలని ప్రజలకు పిలుపునిస్తూ ప్రతి బ్రిటిష్ బానిస సంకెళ్లు నుండి దేశానికి విముక్తి కల్పించడమా లేదా వీరమరణము పొందడమా అనేది తేల్చుకుందాం. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అందరం ఒకటిగా నిలబడి యావత్ ప్రపంచాన్ని ఎదిరిద్దాం.అంటూ రగిలించిన స్వాతంత్ర్య స్ఫూర్తి కోట్లాది మంది భారతీయులు బ్రిటిష్ వారిని తరిమి తరిమి కొట్టి గడగడలాడించి చివరికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధించి క్విట్ ఇండియా ఉద్యమం చరిత్రలో కీలక ఘట్టంగా చిరస్మనీయంగా నిలిచిపోయింది అంటూ ప్రశంశించారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**కర్నూలు రేంజ్ డీఐజీ డా. కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 8)**రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా ప్రతి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కర్నూలు రేంజ్ డీఐజీ డా. కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు.వాహనదారులు రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా నివారించవచ్చని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలను అతివేగంగా నడపరాదని, ఓవర్‌లోడ్‌తో ప్రయాణించకూడదని అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలకు వివరించి, డ్రంకెన్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని పోలీసులు పేర్కొన్నారు.

# వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి



**గుత్తి, ఆగస్టు 8: (రిపబ్లిక్ న్యూస్)**వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చి తగిన రాజకీయ, సామాజిక గుర్తింపు కల్పించాలని మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజాసమితి జిల్లా నాయకులు చంద్రశేఖర్, రమేశ్ డిమాండ్ చేశారు. శనివారం గుత్తి ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.రాయలసీమ, కోస్తా ప్రాంతాల్లో వాల్మీకులు బీసీ జాబితాలో కొనసాగడం వల్ల విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అన్యాయం జరుగుతోందని అన్నారు. వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఎస్టీ హోదా కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బోయ నాగప్ప, బండగేరి రవి, బోయ సుధాకర్, బోయ ప్రసాద్, ఆర్.బి. సందీప్, కంబగిరి పుల్లయ్య, ఆర్.బి. సర్వేష్, బొగ్గు రాము, గుజ్జుల సూరి, ఆర్.బి. రాము, లాలు, పవన్, వినయ్, బి. వెంకటేష్, సూరి, ప్రవీణ్, బోయ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జీపు జాత

**గుత్తి, ఆగస్టు 8:( రిపబ్లిక్ న్యూస్ )**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసేందుకు సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన 'మార్పు కోసం జీపు జాత' మూడో రోజు శనివారం గుత్తికి చేరుకుంది. పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో సీపీఐ గుత్తి మండల కార్యదర్శి రామదాసు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 6 నుంచి 14వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా జీపు జాత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పది డిమాండ్లతో జీపు జాత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 17న అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జీపు జాతకు సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి సారథ్యం వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి, నియోజకవర్గ నాయకులు రమేష్‌బాబు, పట్టణ కార్యదర్శి రాజుయాదవ్, సహాయ కార్యదర్శులు నజీర్, మహమ్మద్, మండల సహాయ కార్యదర్శులు వెంకట్రాముడు, నరసింహయ్య, మధుసూదన్‌రావు, సీనియర్ నాయకులు షఫీ, రామకృష్ణ, టి.ఎం. బాషా, గోపాల్, ఆటో డ్రైవర్లు కోన అమర్, మౌలాలి, శివకుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా కళాబృందం సభ్యులు కుళ్లాయప్ప, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి.. సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**రూ.37.11 కోట్లతో తాగునీటి పనులకు శ్రీకారం**

**గుంతకల్లు, ఆగస్టు 8:**

రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్లు మండల ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌యాదవ్ పిలుపు మేరకు శనివారం గుంతకల్లు పట్టణంలోని పాత గుంతకల్లు వాల్మీకి సర్కిల్‌లో కూటమి ఆధ్వర్యంలో డోర్‌టుడోర్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డోనముక్కల రోడ్డు ఎన్టీఆర్ కాలనీలో అమృత్ 2.0 పథకం కింద రూ.37.11 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

**ఇంటింటికీ సంక్షేమ పథకాల ప్రచారం**

డోర్‌టుడోర్ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి వృద్ధులు, వితంతువులు, ఇతర అర్హులకు ఆర్థిక భరోసా కల్పించామని, వికలాంగులకు రూ.6 వేల వరకు పింఛన్ అందిస్తున్నామని చెప్పారు.

దీపం పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదువుతున్న పిల్లలకు ఆర్థిక సాయం అందిస్తూ విద్యారంగాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఉచిత ఇసుక విధానం ద్వారా నిర్మాణ రంగానికి ఊతమిచ్చి కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు సామాన్యుల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సహకరిస్తోందని చెప్పారు. పేదలకు రూ.5కే నాణ్యమైన భోజనం అందించేందుకు అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించామని పేర్కొన్నారు.

**రూ.37.11 కోట్లతో తాగునీటి పనులు**

డోనముక్కల రోడ్డు ఎన్టీఆర్ కాలనీలో అమృత్ 2.0 పథకం కింద రూ.37.11 కోట్లతో చేపట్టనున్న తాగునీటి సరఫరా పైపులైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీ వాసులు ప్రజా దర్బార్‌లో తాగునీటి సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అమృత్ 2.0 పథకం కింద నిధులు మంజూరు చేయించామని చెప్పారు.

కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడమే లక్ష్యంగా పైపులైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు చేపడుతున్నామని జయరాం తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత కాలనీవాసులకు నిరంతర తాగునీటి సరఫరా అందుబాటులోకి వస్తుందన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి, కేసి హరి, ఆమ్లెట్ మస్తాన్, అంజి, గుణశేఖర్, రామన్న చౌదరి, బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, టిడిపి, బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై వైసీపీ పోరుబాట

**మూడో రోజు నిరాహార దీక్షకు భారీగా హాజరు**

**గుంతకల్, ఆగస్టు 8:( రిపబ్లిక్ న్యూస్)**



డీఎస్సీ నియామకాల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి పర్యవేక్షణలో శనివారం మూడో రోజు నిరాహార దీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి గుంతకల్లు, గుత్తి, పామిడి ప్రాంతాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా నైరుతిరెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ నియామకాల ప్రక్రియలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గుంతకల్లు పట్టణంలో డీఎస్సీ అభ్యర్థి ప్రభావతి న్యాయం కోసం దీక్ష చేస్తున్న సమయంలో కొందరు టీడీపీ కండువాలతో ఆమె పక్కన కూర్చున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడంపై ఆమె ప్రశ్నలు సంధించారు.డీఎస్సీ నియామకాల్లో అవకతవకలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించాలని నైరుతిరెడ్డి డిమాండ్ చేశారు. మంత్రి తక్షణమే పదవికి రాజీనామా చేయాలని కోరారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ వారి తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

**10న భారీ ర్యాలీ:**డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా ఈ నెల 10న గుంతకల్లు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు నైరుతిరెడ్డి తెలిపారు. ర్యాలీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఖలీల్, అబ్దుల్ బషీద్, గుత్తి పట్టణ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మల్లయ్య యాదవ్, వరలక్ష్మి, గురు ప్రసాద్, పీరా, వాల్మీకి రాము, వరదరాజులు, రంగనాథ్ రెడ్డి, పుల్లారెడ్డి, గోపీనాథ్ రెడ్డి, రమేష్ రెడ్డి, గుత్తి, పామిడి, గుంతకల్లు పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

**తెలంగాణ కోసం కొట్లాడిన మాకు తెలియదు**

**నీటి వాటాల విషయంలో తేడా వస్తే**

**తెలంగాణ భగ్గుమంటది**

**నీళ్లు ఎత్తిపోయడం కూడా చేతకాని సిఎం**

**రేవంత్ రెడ్డి**

**మీడియా సమావేశంలో మండిపడ్డ**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్,ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**

క్షుద్రపూజలు అని చెప్పి క్షుద్ర రాజకీయాలు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్లం. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన వాళ్లం. క్షుద్ర రాజకీయాలు చేయవలసిన అవసరం తమకు లేదని వెల్లడించారు. అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ బాగుండాలని కోరుకుంటాం. కాంగ్రెస్ లాగా పార్టీ క్షుద్ర రాజకీయాలు మాకు తెలియదని పేర్కొన్నారు. హరీష్ రావు గుడికి పోతే తప్పా? ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయవచ్చా? కాంగ్రెస్ పార్టీలాగా మేడిగడ్డకు, చెక్ డ్యామ్‌లోనూ ధ్వంసం చేసి ఓట్లు దండుకోవాలని చూడలేదని ఆరోపించారు. నీళ్లు ఉన్నా కూడా రైతులను ఎండబెట్టే కాంగ్రెస్ సంస్కృతి బీఆర్ఎస్‌ది కాదని అన్నారు. కరెంటు ఉండి కూడా వ్యవసాయదారుడికి 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదు. ఏ సబ్ స్టేషన్‌కైనా రావడానికి మేము సిద్ధం. 24 గంటల కరెంట్ వస్తే ఇంకా ఎక్కడ ఉందో చెప్పాలి. కనీసం ఐదు, ఆరు సార్లు ప్రతిరోజూ కరెంట్ కోతలు అవుతున్నాయని విమర్శించారు. కోర్టులు చెప్పినా హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని ప్రజాస్వామిక వాదులు గుర్తించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనా విధానాన్ని గుర్తించాలని, రేవంత్ రెడ్డి హిట్లర్ అని చెప్పుకున్నట్లే రాజ్యాంగ వ్యవస్థలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర లక్షల మందికి 58 జీవో ద్వారా పట్టాలు ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క పట్టా అయినా ఇవ్వలేదని, పైగా వేలాది మంది ఇళ్లను కూలగొట్టిందని ఆరోపించారు. హైదరాబాద్ లోని 10,000 ఎకరాల విలువైన భూమి పారిశ్రామిక భూముల విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్న 5 లక్షల కోట్ల స్కామ్ పైన రాష్ట్ర ప్రజలను జాగృతం చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. హిల్ట్ పాలసీ ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జేబులో వేసుకుంటుందో ప్రజలందరికీ అర్థమయ్యేలా లేఖల రూపంలో, ప్రజెంటేషన్ ల రూపంలో ప్రజల ముందు ఉంచుతామన్నారు. రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదని తెలిపారు. తాము డిమాండ్ చేస్తేగానీ పంప్‌లు ఎందుకు ఆన్ చేయలేదని ప్రశ్నించారు. సీఎంకు ఎప్పుడు నీళ్లు ఎత్తిపోయాలో కూడా తెలియదని విమర్శించారు. హరీశ్‌రావు ఈ విషయంపై ప్రశ్నించినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సీఎం రేవంత్ దృష్టిలో భూమి అంటే రియల్ ఎస్టేట్ అని ఎద్దేవా చేశారు.కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకొని తెలంగాణకు నీటి వాటాల్లో అన్యాయం చేస్తే, తెలంగాణ ఉద్యమానికి మించి మరొక ఆందోళన

తెలంగాణలో వస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లో మీడియాతో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. వచ్చేవారం జరిగే జీఆర్ఎంబీ సమావేశం ఎజెండా ఎందుకు అంగీకరించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం ఎజెండా పూర్తిగా తెలంగాణ హక్కులను కాల రాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కులను ఏ విధంగా కాపాడతారో రేవంత్, ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ వ్యతిరేకి ఆదిత్యనాథ్ దాస్ ని సలహాదారుగా పెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. తెలంగాణలో ఒక్క ఇంజనీర్ కూడా లేరా? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చెప్పుచేతల్లోకి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది. చంద్రబాబు చెప్పు చేతల్లో రేవంత్ రెడ్డి నడుస్తున్నాడు. రేవంత్ రెడ్డికి సిగ్గుంటే ఆదిత్యనాథ్ దాస్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలతో కొట్లాడిన తెలంగాణలో మరోసారి నీళ్ల దోపిడీకి తెలంగాణ గురవుతున్నదని, ఇదే జరిగితే కచ్చితంగా బీఆర్ఎస్ మరోసారి నీళ్ల కోసం ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉంటే ఈ సమావేశాన్ని బహిష్కరించాలని సూచించారు. నార్లాపూర్‌ను ముట్టడించి పంపులను ఆన్ చేస్తామని బీఆర్ఎస్ హెచ్చరికలకు ప్రభుత్వం దిగివచ్చి పంపులని ఆన్ చేసిందని వెల్లడించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి పాలమూరు నీళ్లు ఇచ్చే సోయి లేదు. వర్షాలు పడి పక్క రాష్ట్రం నీళ్లు ఎత్తి పోసుకుంటే ముఖ్యమంత్రికి పట్టింపు లేదు. ప్రధాన ప్రతిపక్షం ముళ్లు కట్టెతో పొడిస్తేనే ఈ ప్రభుత్వం స్పందిస్తుంది లేదంటే నిద్రపోతున్నదని పేర్కొన్నారు.

# బొద్దింకల వేటలో రాహుల్ !




**ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
బొద్దింకలను బుట్టలో వేసుకోవడమెలా? ఇప్పుడు ఇదే ఆలోచనతో కాంగ్రెస్ అప్రకటిత అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రయత్నంలో తను ఉన్నారని చెప్పాలి. బొద్దింకలకు మద్దతుగా ఆయన కార్యక్రమాలు చేస్తున్నారు. నిజానికి ఈ బొద్దింకల వెనక కాంగ్రెస్ పార్టీ కూడా ఉందన్న టాక్ ఒకటి రాజధానిలో చక్కర్లు కొడుతోంది. మోడీని పడగొట్టాలంటే రాహుల్‌తో కావడం లేదు. ఆయన జనం దగ్గర పెద్దగా ప్రతిష్టను సంపాదించలేకపోయారు. యూపిఎ ప్రభుత్వం ఓడినప్పటి నుంచి నానా కష్టాలు పడ్డా లాభం లేకుండా పోతోంది. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని బాగా ప్రచారం చేయడంతో గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కొంత పుంజుకుంది. అయితే ఇది రాహుల్ నాయకత్వాన్ని పుంజుకునేంతగా మాత్రం కాదు. ఇప్పుడు ఇటీవల దేశంలో ఓ కుదుపు కుదిపిన బొదింకలను బుట్టలో వేసుకునే ప్రయత్నం లో ఉన్నారు. వారి ఆందోళనకు మద్దతుగా పార్లమెంట్‌లో పోరాడుతున్నారు. అలాగే వారితో కలసి పని చేసేందుకు ఉత్సాహ పడుతున్నారు. ఇటీవల ఉద్యమంలో పాల్గొన్న కొందరు విద్యార్థులతో కలసి మీడియా ముందుకు వచ్చారు. ప్రయాగ్ రాజ్‌లో జెన్‌జీలతో కలసి ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇవన్నీ కూడా ఓ క్రమపద్దతిలో మోడీని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలుగా గుర్తించాలి. తాజాగా రైతులు కూడా మళ్లీ రోడ్డెక్కబోతున్నారు. ఈ ఇద్దరిని కలిపితే వాలిలా తన బలం కూడా పెరుగుతుందని భావిస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే ఇటీవల రాహుల్ తన ఆహార్యాన్ని కూడా మార్చారు. జీన్స్, టి షర్ట్‌తోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఖద్దరు బట్టలను ఉత్తికి అవతల పడేశారు. యువతరం మనసులో ఏముందో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీ విధానాలు, నినాదాలను సవరించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితందీనిని రుజువు చేస్తోంది. ఎన్నికలు రాగానే సరికొత్త సంక్షేమ పథకాలను ప్రకటించి ఓటర్లకు డబ్బు పంచితే చాలన్న భావన ఇప్పటివరకు ఉండేది. తమిళనాడు ఎన్నికలు ఇందుకు భిన్నంగా ఫలితాలను ఇచ్చాయి. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ డబ్బు పంచకుండాఇ, పెద్దగా ప్రకటనలు చేయకుండా ద్రవిడ పార్టీలను దెబ్బతీసారు. తమిళనాడులో యువతను ఆకట్టుకోవడం ద్వారా విజయ్ అధికారంలోకి వచ్చారు. విజయ్ కూడా ద్రవిడ పార్టీలతో పోటీపడి సంక్షేమ పథకాలు ప్రకటించినా ప్రజలు వాటి గురించి పట్టించుకోలేదు. నిజానికి నేటి తరానికి చెందిన యువత కేవలం సంక్షేమ పథకాలను మాత్రమే కోరుకోవడం లేదు. ప్రభుత్వంలో జవాబుదారీతనం కోరుకుంటున్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం ఇప్పుడు లోపించింది. అధికార దుర్వినియోగం పెచ్చరిల్లింది. పాలకులు విలాసాలు పెరిగాయి. ప్రభుత్వాలలో ఏ స్థాయిలో కూడా జవాబుదారీతనం కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క ఫైలు కూడా దానంతట అది కదిలే పరిస్థితి లేదు. లంచం ఇవ్వనిదే కాగితం కదలని పరిస్థితి. ఈ కారణంగానే ఈ దేశ యువతలో ఆశలు, ఆకాంక్షలతో పాటు నిరాశా నిస్పృహలు చోటుచేసు కుంటున్నాయి. అందుకే అవకాశం రాగానే మార్పును ఆహ్వానిస్తున్నారు. పరీక్షా పేపర్ల లీక్ విషయంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. తాము చేసే పనులే మంచివనే పరిస్థితికి మోడీ వచ్చేశారు. అందుకే ఆయన ప్రజల గుండెచప్పుడు వినలేకపోతున్నారు. జెన్‌జీ లంతా బొద్దింకల రూపంలో నిరసనలు తెలపడంతో కొంత సర్దుకున్నా, పూర్తిగా సర్దుకునేందుకు సిద్దం కావడం లేదు. దీన్ని అవకాశంగా తీసుకుని రాహుల్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. అందుకే దేశంలోని రాజకీయ పార్టీలు బొద్దింకల పేరు ఎత్తగానే భయపడుతున్నాయి. నిన్నటి తరం ఆలోచనలతో, పాత చింతకాయ పచ్చడి విధానాలతో నడుస్తున్న పార్టీలకు ఎన్నికలలో నవతరం నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. యువతరంలో ఆశలు,ఆకాంక్షలు పెరుగుతున్న సమయంలోనే నిరాశా నిస్పృహలు కూడా వారిని కమ్మేస్తున్నాయి. బొద్దింకల ఢిల్లీ ఆందోళన ఇందుకు తాజా ఉదాహరణ. ఈ బొద్దింకలను పట్టేస్తే..మనకు తిరుగు లేదని అందరూ ఆలోచన చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఓ అడుగు ముందుకు వేసి వారికి మద్దతుగా పోరాట పంథా అవలంబిస్తున్నారు. పార్లమెంట్ లోపలా, బయటా ఇప్పుడు, విద్యార్థులు, యువత గురించి గట్టిగా మాట్లాడు తున్నారు. యవతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతాయని గుర్తించారు. ప్రధాని మోదీ కూడా సామాజిక మాధ్యమాల్లో యువతరం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా వ్యూహాలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ ఘావత్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తర్వాత దేశాన్ని సుదీర్ఘ కాలం పరిపాలించింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రులుగా పనిచేశారు. కాంగ్రెస్ నాయకుల పెడ ధోరణులు కారణంగా నేటి తరానికి దూరం అయ్యారు. పార్టీని ఎప్పటికప్పుడు యువతతో కనెక్ట్ చేసుకునే పనిని కాంగ్రెస్ నాయకులు చేయలేదు. విధానాలను, ఆలోచనలను సవరించుకొని నవీకరించుకోవడంలేదు. డెబ్బై అయిదేళ్లు పైబడిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్‌గాంధీ యువతను ఆకట్టుకోలేకపోయారు. ఆలస్యంగా అయినా ఇప్పుడు రాహుల్ యువత గురించి ఆలోచి స్తున్నారు. అయితే బొద్దింకల పార్టీ రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. కేవలం ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తామని అభిజిత్ దీప్కే ప్రకటించారు. ఈ క్రమంలో రాహుల్ బుట్టలో పడతారా లేక సొంతగా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తారా అన్నది మున్ముందు తేలనుంది. ఓ వైపు రాజ్యాంగం బుక్, మరోవైపు బొద్దింకల ఎజెండాతో ముందుకు సాగడం ద్వారా జాతీయ స్థాయిలో విజయం సాధించి అధికారం చేపట్టాలన్న లక్ష్యంతో రాహుల్ సాగుతున్నారు.

## లోయలో పడ్డ బొలెరో వాహనం

### ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం

**నైనిటాల్, ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బొలెరో వాహనం లోయలో పడ్డ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. శు క్రవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. దేవ్‌ప్రయాగ్ నుంచి పౌరీ వెళుతున్న బొలెరో వాహనం శుక్రవారం సాయంత్రం సబ్దర్‌ఖల్ వద్ద ప్రమాదానికి గురైంది. రోడ్డు పక్క ఉన్న లోయలో పడిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే దేవ్‌ప్రయాగ్ పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బొలెరోలో ఒకే కుటుంబానికి చెందిన 7 మంది ఉన్నారు. వాహనం లోయలో పడగానే తీవ్రగాయాలపాలై ఐదుగురు అక్కడికక్కడే చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ మరో ఇద్దరిని సహాయక సిబ్బంది దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఓ బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తున్నారు.

-----

## 150 డ్రైవర్ పోస్టులు 2 లక్షల మంది

### హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాలు -వేలదిగా తరలివచ్చిన నిరుద్యోగులు

### సరూర్ నగర్ స్టేడియంలో తోపులాట

**హైదరాబాద్, ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**నగరంలోని సరూర్‌నగర్ స్టేడియం వద్ద తోపులాట జరిగింది. హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు పోటెత్తారు. శనివారం, ఆదివారం డ్రైవర్ల ఎంపిక ఉంటుందని హైడ్రా ప్రకటించింది. దీంతో ఇందులో పాల్గొనేందుకు నిరుద్యోగులు భారీగా తరలిరావడంతో తోపులాట జరిగింది. ఇటీవల హైడ్రా విడుదల చేసిన 150 డ్రైవర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ పక్రియ తీవ్ర గందరగోళానికి దారి తీసింది. డ్రైవర్ పోస్టల కోసం రాష్ట్రంలోని నలుమూల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భారీగా సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకున్నారు. కేవలం 150 పోస్టులు ఉండగా.. ఊహించిన రీతిలో వేలాది మంది పోటెత్తడంతో స్టేడియం మొత్తం నిరుద్యోగులతో కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత, తోపులాట చోటుచేసుకుంది. గంటల తరబడి లైన్లలో వేచి ఉన్నప్పటికీ అధికారుల వైపు నుంచి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. కనీసం తాగడానికి మంచి నీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో లైన్లలో వేచి ఉన్న యువత.. నిర్వాహకుల తీరుపై ఆందోళనకు దిగారు. ఉద్యోగం కోసం జిల్లాలు దాటి వస్తే అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తించారంటూ నిరుద్యోగులు వాపోతున్నారు. వెంటనే స్థానిక పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం అభ్యర్థులకు టోకెన్ ఇచ్చి వెనక్కి పంపిస్తున్నట్లు తెలుస్తోంది. టోకెన్‌లో చెప్పిన టైమ్ ప్రకారం అక్కడకు వచ్చి ఈవెంట్స్‌లో పాల్గొనాలని నిర్వాహకులు చెబుతున్నారు.

## 17 నుంచి ఎపి శాసనభ సమావేశాలు




**అమరావతి,ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. 17వ తేదీన ఉదయం 10 గంటలకు శాసన మండలి మొదలు కానుంది. ఈ మేరకు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ శనివారం నోటిఫికేషన్ విడుదల చేశారు. శాసనసభ, శాసనమండలి సెషన్ సమావేశానికి అధికారిక నోటిఫికేషన్ జారీ చేశారు. నాలుగు రోజుల పాటు 50వ వర్షాకాల సమావేశాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. 17వ తేదీ ఉదయం 9 గంటలకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు మొదలవుతాయని నోటిఫికేషన్‌లో గవర్నర్ పేర్కొన్నారు. 17వ తేదీ ఉదయం 10 గంటలకు శాసన మండలి సమావేశాలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. 17వ తేదీ ఉదయం ఉభయ సభల బీఏసీలు సమావేశం కానున్నాయి. సమావేశాలు ఎన్ని రోజులు జరగాలి, అజెండాను ఉభయ సభల బీఏసీలు ఖరారు చేయనున్నాయి.

## అరుణాచల్‌పై చైనా కుట్రలకు చెక్

### అరుణాచల్ మ్యాప్‌ను విడుదల చేసిన భారత్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్‌లో పలు ప్రాంతాలను తమవిగా చెప్పుకునే చైనాకు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. ఆ రాష్ట్రంలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లు, ఒక సరస్సు సహా 27 కీలక ప్రాంతాలతో కూడిన సవివరమైన ప్రామాణిక మ్యాప్‌ను సర్వే ఆఫ్ ఇండియా విడుదల చేసింది. ఇరు దేశాల మధ్య సరిహద్దుకు సంబంధించి పూర్తి క్లారిటీతో ఈ మ్యాప్‌ను విడుదల చేసింది. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపుల తరువాత ఈ మ్యాప్‌ను ఖరారు చేసినట్టు హోంశాఖ తెలిపింది. తాజా మ్యాప్‌తో ప్రజలకు మరింత అవగాహన పెరుగుతుందని సర్వే ఆఫ్ ఇండియా చెప్పింది. మ్యాప్‌లో తాజాగా చేర్చిన 27 ప్రాంతాల్లో సరిహద్దున ఉన్న మూడు ప్రాంతాలకు (సుబన్‌సిరి జిల్లా) వ్యూహాత్మక ప్రాధాన్యం ఉంది. అదే జిల్లాలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లను కూడా మ్యాప్‌లో చూపించారు. ఈ ప్రాంతాలన్నీ మిలిటరీ మ్యాపుల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్నప్పటికీ సర్వే ఆఫ్ ఇండియా మ్యాపులో వీటిని స్పష్టంగా
చూపించడమంటే చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చినట్టేనని సంబంధిత వర్గాలు తెలిపాయి. మ్యాపులో చూపించిన పలు ప్రాంతాల్లో చైనా, భారత్ దళాల మధ్య ఘర్షణలు జరిగాయి. అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ అని పిలిచే చైనా ఆ రాష్ట్రంలోని 23 ప్రాంతాలకు కొత్త




పేర్లను ఖరారు చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ చర్యలతో క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు ఉండవని చైనాకు భారత్ అప్పట్లోనే గట్టి కౌంటర్ ఇచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగంగానే ఉంటుందని స్పష్టం చేసింది. చైనా, భారత్‌ల మధ్య సరిహద్దు రేఖ మెక్‌మెహన్ లైన్ టిబెట్, అరుణాచల్ ప్రదేశ్‌ను వేరు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అరుణాచల్ ప్రదేశ్‌లో 27 ప్రదేశాలకు భారత్ కొత్త పేర్లను పెట్టింది. కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెడుతున్న నేపథ్యంలో.. దానికి కౌంటర్‌గా ఇండియా కూడా కొత్త పేర్లను ఖరారు చేసింది. భారతీయ మ్యాప్‌లో సుమారు 27 ప్రదేశాలను గుర్తించి .. వాటికి ఇండియా కొత్త పేర్లను పెట్టింది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లో ఆ ప్రదేశాలను గుర్తించారు. స్థానికులు గుర్తుపట్టే రీతిలో ఆ పేర్లను పెట్టినట్లు ప్రకటనలో తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెట్టడాన్ని భారత్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. వాస్తవాధీన రేఖ వెంట ఉన్న లాంగ్ జూ ప్రాంతం కూడా కొత్తగా పేరు పెట్టిన ప్రదేశంలో ఉన్నది. ఇక్కడే 1959లో ఇండియా, చైనా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ప్రాంతంలోకి చైనా దళాలు ఎంటర్ అయ్యాయి. లాంగ్ జూ సమీపంలో ఉన్న మాజా అనే గ్రామాన్ని కూడా కొత్త మ్యాప్‌లో మార్క్ చేశారు. ఇది అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో ఉన్నది. పర్వత ప్రాంతాలైన జో లా, రిజా లా, పుకుర్ లాతో పాటు బిసా గ్రామం కూడా కొత్త లిస్టులో ఉన్నది. హై ఆల్టిట్యూడ్ పాసేజ్‌లో థాగ్ లా ఉన్నది. 1962లో ఇదే ప్రాంతంలో భారత్, చైనా మధ్య ఘర్షణ జరిగింది. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని కూడా అధికారికంగా మ్యాప్‌లో గుర్తించారు. చాంగ్‌లాంగ్ జిల్లాలో ఉన్న జైరాంపూర్‌ను కూడా లిస్టులో పెట్టారు. సాంబో సరోవర్, బారా కుందన్, చోటా కుందన్, దాన్ బారి, ప్రిత్‌నగర్, తెరిత్నగర్, రామ్‌నగర్, జశ్వంత్ ఘర్, సాగర్, పద్మ, జ్యోతినగర్, బైసాకి ప్రాంతాలు కొత్త లిస్టులో ఉన్నాయి. షేర్ ఏ తప్పా స్మారకం, చోటా రూపక్, బారా రూపక్, శివాజీ నగర్, సున్పురా, కమలాంగ్ నగర్, కమలాంగ్ సాంక్చరీ, బుద్దామందిర్ కూడా జాబితాలో ఉన్నాయి. అరుణాచల్ ప్రదేశాన్ని .. జాంగ్‌నాన్ అని చైనా పిలుస్తున్నది.

## సిఎన్‌జికి ప్రత్యామ్నాయంగా బయోగ్యాస్

### దేశీయంగా ఉత్పత్తి పెంచాలన్న లక్ష్యంలో కేంద్రం -ఇంధన అవసరాలు తీర్చుకునేలా ప్రణాళికలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :** దేశంలో పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమాన్ని ప్రోత్సహించిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో సీఎన్‌జీలో కూడా బయోగ్యాస్‌ను మిళితం చేసి వినియోగదారులకు అందించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం కేంద్ర మంత్రివర్గం రూ.23,731 కోట్ల వ్యయంతో గోబర్ధన్ పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా దేశీయంగా కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తిని పెంచడంతో పాటు, దిగుమతి చేసుకునే సహజ వాయువుపై ఆధారపడటాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం. గోబర్ధన్ అంటే సేంద్రియ గ్యాస్. ఈ పథకాన్ని 2027 నుంచి 2036 ఆర్థిక సంవత్సరాల మధ్య అమలు చేయనున్నారు. దేశవ్యాప్తంగా సేంద్రీయ వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ ఉత్పత్తిని భారీగా పెంచడం, ఆ గ్యాస్‌ను సీఎన్‌జీ నెట్‌వర్క్‌లో వినియోగించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. కంప్రెస్డ్ బయోగ్యాస్ ను పశువుల పేడ, పంట అవశేషాలు, పురపాలక వ్యర్థాలు, ఆహార వ్యర్థాలు, చెరకు కర్మాగారాల వ్యర్థాలు వంటి సేంద్రీయ పదార్థాల నుంచి ఉత్పత్తి చేస్తారు. శుద్ధి పక్రియ అనంతరం ఈ గ్యాస్ రసాయనికంగా సహజ వాయువుకు చాలా దగ్గరగా ఉంటుంది. అందువల్ల



ఇప్పటికే ఉన్న సీఎన్‌జీ, పీఎన్‌జీ పంపిణీ వ్యవస్థల ద్వారానే దీన్ని సరఫరా చేయవచ్చు. ప్రభుత్వం ప్రకటించిన ఈ నిర్ణయంతో ప్రస్తుతం ఉపయోగిస్తున్న సిఎన్‌జి కార్ల యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బయో-గ్యాస్ రసాయనిక లక్షణాలు సహజ వాయువుకు సమానంగా ఉండటంతో వాహనాల్లో ఎలాంటి ఇంజిన్ మార్పులు లేదా హార్డ్‌వేర్ అప్‌గ్రేడ్ అవసరం ఉండదు. పెట్రోల్‌లో ఇ20 వినియోగానికి ప్రత్యేక ఇంజిన్ అవసరమైనట్లు గా, బయో-అఔఉ విషయంలో అలాంటి నిబంధనలు ఉండవు. ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం నగర గ్యాస్ పంపిణీ సంస్థలకు బయోగ్యాస్ మిశ్రమం తప్పనిసరి కానుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో 3 శాతం బయోగ్యాస్ మిశ్రమంతో ప్రారంభించి, 2027-28లో 4 శాతానికి, 2028-29 నుంచి 5 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. పథకం అమలుతో దేశీయంగా బయో-గ్యాస్ ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. రాబోయే దశాబ్దంలో బయోగ్యాస్ ఉత్పత్తి దాదాపు 10 రెట్లు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో విదేశాల నుంచి సహజ వాయువు దిగుమతులపై ఆధారపడటం తగ్గి,
దేశ విదేశీ మారక వ్యయాన్ని కూడా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ÷శింద్రీయ వ్యర్థాలను వినియోగించి ఇంధనం ఉత్పత్తి చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణ మెరుగుపడటమే కాకుండా, పర్యావరణ కాలుష్యం కూడా తగ్గే అవకాశం ఉంది. అదే సమయంలో రైతులకు పంట అవశేషాలు, పశువుల పేడ వంటి వనరుల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశాలు కూడా ఈ పథకం ద్వారా ఏర్పడనున్నాయి. దేశంలో స్వచ్ఛమైన ఇంధన వినియోగాన్ని పెంచే దిశగా గోబర్ధన్ పథకం కీలక అడుగుగా భావిస్తున్నారు.

## జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందజేసిన మాచాని సోమనాథ్

### అనిల్ వైద్య ఖర్చులకు రూ.15 వేల సాయం



**ఎమ్మిగనూరు, ఆగష్టు, 8(,ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టు అనిల్‌కు రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్ ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం పట్టణంలోని తన స్వగృహంలో అనిల్‌కు రూ.15 వేల నగదు సహాయాన్ని అందించారు.

ఈ సందర్భంగా మాచాని సోమనాథ్ మాట్లాడుతూ.. జర్నలిస్టు అనిల్ కంటి సంబంధిత సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్నామని తెలిపారు. వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేయాలని జర్నలిస్టుల యూనియన్ నాయకులు కోరడంతో వెంటనే స్పందించి రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశామని చెప్పారు.అనిల్ వైద్యానికి ఇంకా ఏమైనా ఆర్థిక అవసరం ఉంటే జర్నలిస్టు సోదరులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని సోమనాథ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయ మిత్రులు, జర్నలిస్టుల యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే అల్మాయిపేట్ గ్రామంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు తెనుగు రాజయ్య జన్మదిన సంబరాలు







**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 8**

సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం ఆందోల్ మండలం అల్మాయిపేట్ గ్రామం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ ఐకాన్ తనను నమ్ముకున్న వ్యక్తులు ఎవరైనా సరే పార్టీలకు సంబంధం లేకుండా ఎవరికి ఆపద వచ్చిన నేనున్నాను మీకు అని భరోసానిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను ఎల్లవేళలా కాపాడుకుంటూ తనదైన శైలిలో తన ఒక ఉపాధ్యాయ వృత్తిలో ఉండి కూడా ప్రజాసేవే నాకు ముఖ్యమని భావిస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలిసి మెలిసి ఉండే వ్యక్తిగా పేరు తెచ్చుకున్న తెనుగు రాజయ్య ఆయన పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో సంబరాలు అం బరాన్ని అంటే విధంగా పార్టీ నాయకులు నిర్వహిస్తున్నారు . ఈ యొక్క కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు చిన్నలు పెద్దలు అందరూ విచ్చేసి విజయవంతం చేయగలరని కోరుకుంటున్న మీ మాజీ సర్పంచ్ బుడ్డోల్ల రవిశంకర్

## మహిళా ఎస్ఐ పట్ల అసభ్య ప్రవర్తన వైకాపా నేత చింతాడ రవికోసం గాలింపు

**శ్రీకాకుళం,ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**జిల్లాలోని ఆమదాలవలస వైసీపీ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. రవి కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ పోలీసులు గాలిస్తున్నారు. మహిళా ఎస్ఐపై అసభ్యంగా ప్రవర్తించిన కేసులో రవికుమార్ పరారీలో ఉన్నారు. ఇటీవల వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆముదాలవలస వైసీపీ ఇన్‌ఛార్జి చింతాడ రవి.. మహిళా ఎస్ఐపై అనుచితంగా ప్రవర్తించారంటూ ఓ వీడియో బయటకు వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి వైసీపీ నేత సహా 21 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో రవి ఏ1గా ఉన్నారు. జగన్ పర్యటన అనంతరం గత పది రోజులుగా అరెస్ట్ భయంతో వైసీపీ నేతతోపాటు అనుచరులంతా అజ్ఞాతంలోకి వెళ్లారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. రవిని అరెస్ట్ చేసేందుకు విస్తృతంగా గాలిస్తున్నారు. నిన్నటి నుంచి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి వైసీపీ నేత ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. 21 మందిలో నిన్న రాత్రి ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహిళా ఎస్ఐపై అనుచితంగా ప్రవర్తించడంతో పాటు దాడి చేశారనే ఉద్దేశంతో రవితో పాటు 21 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో వైసీపీ నేతను ఏ క్షణంలో అయినా అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## ఏపీటీడీసీ ఆధ్వర్యంలో టూర్ ప్యాకేజీ

**విజయవాడ - వాడపల్లి- విజయవాడ ఒక రోజుటూర్**

**జండా ఊపి ప్రారంభించిన ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ**




**విజయవాడ, ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :** రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఆధ్వర్యంలో విజయవాడ- వాడపల్లి - విజయవాడ వాహన బస్సును శనివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ కేంద్రం వద్ద ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. భక్తులకు, పర్యాటకులకు అధునాతన సౌకర్యవంతమైన రవాణా, ఆహార వసతులతో ప్రణాళికాబద్ధమైన తీర్థయాత్ర అనుభవాన్ని అందించటంలో భాగంగా ప్యాకేజీని రూపకల్పన చేసినట్లు ఆయన అన్నారు. ప్రతీ శనివారం ఉదయం 4 గంటలకు ప్రారంభమై రాత్రి 7 గంటలకు తిరిగి విజయవాడ చేరుకుంటామన్నారు. ప్యాకేజీ ధర పెద్దలకు రూ. 1,160/-, పిల్లలకు రూ. 1,000/- గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రుసుములో బస్సు రవాణా ఛార్జీలతో పాటు ఉదయం అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన వసతి కలిగి ఉంటాయని అన్నారు. ఆలయ దర్శనం టికెట్ ఛార్జీలను పర్యాటకులే స్వయంగా భరించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రత్యేక యాత్రను సద్వినియోగం చేసుకోవాలనుకునే భక్తులు మరియు పర్యాటకులు ఋఋఋ.ఖజ్ఞ్సఎ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో గానీ, లేదా విజయవాడ బందర్ రోడ్, లెమన్ ట్రీ హోటల్ పక్కన ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ వద్ద నేరుగా సంప్రదించి తమ సీట్లను ముందుగానే బుక్ చేసుకోవాలని జనరల్ మేనేజర్ టి ఎస్ వి నారాయణ తెలిపారు.

# పరిష్కారం పొందే వరకు ఆగదు పోరాటం: సిపిఐ.






**రైల్వే కోడూరు ఆగస్టు 8 రిపబ్లిక్ న్యూస్.**

రాష్ట్రంలో జరుగుతున్న నియంతృత్వ పాలనకు వ్యతిరేకముగా సమాజంలో మార్పు కోసం సిపిఐ గ్రామాలలో పాదయాత్ర ప్రారంభించింది, గ్రామాలలోని సమస్యలకు పరిష్కారం పొందే వరకు పోరాటం ఆగదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య అన్నారు,

ఓబులవారిపల్లె మండలంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి చింతలపూ రి నాగమ్మ ఆధ్వర్యంలో

మూడవ రోజు పాదయాత్ర బాలిరెడ్డిపల్లి హరిజనవాడ నుండి ప్రారంభమై బాలాజీ నగర్ ఎస్టి కాలనీ. శివాజీ నగర్ ఎస్టీ కాలనీ. తిరుగుడుపల్లి హరిజనవాడ. ఎర్రగుంట కోట గ్రామం. హరిజనవాడ. మూలపల్లి అరుంధతి వాడ. సున్న పరాలపల్లి. ఎద్దుల వారి పల్లి బీసీ కాలనీ. ఎద్దుల వారి పల్లి గ్రామం. అద్దిపల్లి గ్రామం. రాములమ్మ కాలవ ఎస్ టి కాలనీ వరకు పాదయాత్ర సాగిందన్నారు,ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఎం జయరామయ్య. డిహెచ్పిఎస్ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి కటారి గోపాల్ ఉమ్మడిగా మాట్లాడుతూనరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు అయినా ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోకపోగా, ఎన్నికల్లో చేసిన ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు. అధికారంలోకి రాకముందు నోటికొచ్చిన హామీలిచ్చి గద్దె నెక్కిన తర్వాత ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. దేశ రాజకీయాల్లో మార్పు రావాలని ప్రజాస్వామిక విధానాలు అమలు చేయడంలో మార్పు రావాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం మార్పు రావాలి. మతోన్మాదాన్ని వ్యతిరేకించడంలో మార్పు రావాలి. రాజ్యాంగ హక్కులు పరిరక్షించడంలో మార్పు రావాలి. ఎన్నికల విధానంలో మార్పు రావాలి. ధరల పెరుగుదలను అరికట్టడంలో మార్పు రావాలి. ఆర్థిక విధానాల అమలులో మార్పు రావాలి. కష్టించి పని చేసే శ్రమ జీవుల జీవితాల్లో మార్పు రావాలి. ఇవన్నీ జరగాలంటే 12 ఏళ్లుగా డిల్లీ గద్దెపై కూర్చుని నియంతృత్వ విధానాలు అమలు చేస్తున్న బీజేపీని అధికారం నుంచి గద్దె దించాలని పేర్కొన్నారు. దేశంలో ఐదు లక్షల చిన్న, పెద్ద పరిశ్రమలు మూతపడి, ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోయే పరిస్థితి ఉత్పన్నం అవుతూ ఉందని అన్నారు. దేశంలో సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, బ్లాక్ మార్కెటింగ్ వ్యవస్థ విజృంభించి ప్రజలను దోచుకుంటోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తున్నారని, ప్రశ్నించే ప్రతి గొంతుకను జైళ్లలో నిర్బంధిస్తున్నారని మండిపడ్డారు. కులాలు, మతాలు, జాతుల మధ్య తగువులు పెట్టి దేశాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. మహిళలకు రక్షణ కల్పిస్తామని మహిళల వరకు పసిపిల్లల నుంచి మహిళల వరకు వారిపైన అత్యాచారాలు జరుగుతున్నాయని, మహిళల రక్షణకు సంబంధించినట్లలో ఏ ఒక్క అంశంలో కూడా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కాపాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, బ్లాక్ మార్కెటింగ్ వ్యవస్థ విజృంభించి ప్రజలను దోచుకుంటోందని మండిపడ్డారు.సెప్టెంబర్ 1న దిల్లీలో జరిగే 'చలో దిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని

రైల్వే కోడూరు నియోజకవర్గం లో ప్రజలకు పిలుపునిచ్చారు

షేక్ హాజిమబి. వెంకటరమణ, రమణయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు ఏ గ్రామానికి పోయిన ఆ గ్రామ ప్రజలు ఎర్రజెండాను స్వాగతించినందుకు గ్రామాల ప్రజలకు సిపిఐ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడూ ఈ ఎర్రజెండా పేద ప్రజల సమస్యలు ఎక్కడుంటే అక్కడకి వచ్చి పేద ప్రజలను ఆదుకుంటామని,ఆదిశగా ముందుకు సాగుతుంది ఎర్రజెండా పోరు అన్నారు,

# సపోర్టు విద్యుత్ స్తంభం వల్ల పొంచి ఉన్న ప్రమాదం.

**రైల్వే కోడూరు ఆగస్టు 8 రిపబ్లిక్ న్యూస్.**

విద్యుత్ స్తంభాలకు సపోర్ట్ గ మరో విద్యుత్ స్తంభంనిలిపారు క్లాంపులు బిగించడం మరిచారు

ప్రాణాలకు ముప్పుగా మారుతున్న అసంపూర్తి విద్యుత్ పనులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్ చేస్తున్నారు,ఓబులవారిపల్లి మండల పరిధిలోని చెన్నరాజుపోడు పంచాయతీ గాడివారిపల్లినుండి చెన్నారాజుపాడు మధ్య విద్యుత్ లైన్ల స్తంభాలకు సపోర్టుగా మరో స్తంభాన్ని పెనుగాలులు వేసిన సమయాల్లో పడిపోకుండా ఉంచినటువంటి స్తంభానికి క్యాంపులు బిగించకుండా అలా వదిలివేశారు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ప్రమాదం పొంచి ఉంది అని గ్రామస్తులు చేశారు ఈ దారి గుండా పాదాచార్యులు పశువుల కాపరులు ద్విచక్ర వాహనదారులు ఫోర్ వీలర్స్ అన్ని రకాలుగా ఈ రహదారి ఉపయోగంలో ఉంది అకాల వర్షాలు పెనుగాలలో తుఫానులు సంభవిస్తే చెప్పకనే ప్రమాదం జరిగిపోతుంది కాంట్రాక్టర్లు ఈ నిర్లక్ష్యం ఈ రహదారి గుండా మేకలు గొర్రెలు బర్రెలు ఎద్దులు మనుషులు అన్ని రకాలుగా తిరుగుతూనే ఉంటారు ఏ క్షణంలో ప్రమాదం జరుగుతుందో చెప్పలేం ఇది విద్యుత్ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి నిదర్శనం,ప్రాణాలతో ప్రాణుల పట్లకాంట్రాక్టు సిబ్బంది చేపట్టిన విద్యుత్ పనులు ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి. 24 గంటల విద్యుత్ సరఫరా లైన్లకు సంబంధించిన స్తంభాలకు అదనపు సపోర్టుగా మరో స్తంభాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, వాటిని సక్రమంగా క్లాంపులతో



బిగించకుండా వదిలేయడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ స్తంభాలకు సపోర్టుగా ఏర్పాటు చేసిన స్తంభాలను, ఇతర భద్రతా పరికరాలతో పటిష్టంగా బిగించాల్సి ఉండగా, కేవలం విద్యుత్తు లైను స్తంభానికి మరో స్తంభం ఏటవాలుగా ఆనుంచి క్యాంపులు బిగించకుండా వదిలేయడం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో భారీ వర్షాలు, ఈదురుగాలులు, తుపానులు సంభవించే అవకాశం ఎంతైనా ఉంది. ఈ సమయంలో సపోర్టుగా ఏర్పాటు చేసిన స్తంభాలు పక్కకు ఒరిగి లేదా కిందపడితే తీవ్ర ప్రమాదం ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ మార్గంలో ప్రతిరోజూ ద్విచక్ర వాహనాలు, కార్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు పశు వులు రాకపోకలు సాగిస్తుంటాయని, స్తంభం అకస్మాత్తుగా కూలిపోతే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. కాంట్రాక్టు పనులు చేపట్టే సిబ్బంది కనీస భద్రతా ప్రమాణాలను పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సపోర్టుగా ఏర్పాటు చేసిన స్తంభాలకు క్లాంపులు బిగించి పటిష్టంగా ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిర్లక్ష్యంగా పనులు నిర్వహించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉద్యోగాల భర్తీలో అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలి.

**నిరాహార దీక్షకు మద్దతు ప్రకటించిన కళాకారులు, మేధావులు, విద్యార్థులు, మహిళలు.**








**రైల్వే కోడూరు ఆగస్టు 8 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వే కోడూరు పట్టణంలోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద రైల్వేకోడూరు నియోజకవర్గ వైసిపి పార్టీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ అక్రమాలపై చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడవరోజు ఓబులవారిపల్లి మండల వైసిపి కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, పుల్లంపేట వైయస్సార్సీపీ కన్వీనర్ ముస్తాక్, మరియు రాయలసీమ జోన్ వైసీపీ బూత్ కమిటీ అధ్యక్షులు, డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, వైసిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి సుంకేసుల రఫీ లు మూడవరోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో కూర్చున్న వైసిపి నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ ఉద్యోగాల నియామకాల్లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అక్రమాలు, నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టామని,

**లక్షలాది ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు మోసం**

సంవత్సరానికి 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, కేవలం 16 వేల డిఎస్సి పోస్టులకే పరిమితమైందని ఎద్దేవా చేశారు . ఇందులో కూడా దాదాపు 400 పోస్టులను ఎటువంటి అర్హతలు లేకుండా, కేవలం నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నారనే కారణంతో అడ్డగోలుగా కట్టబెట్టారని ఆరోపించారు.

**సిబిఐ విచారణకు ఎందుకు భయం?**

గతంలో నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువత రోడ్డుపైకి వచ్చి పోరాటం చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో జరిగిన ఉద్యోగాల భర్తీ అక్రమాలపై ప్రభుత్వం నిర్భయంగా సిబిఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి ఆరోపణలు వచ్చినా స్వయంగా అసెంబ్లీలోనే సిబిఐ విచారణకు ఆదేశించే ధైర్యం చూపారు. కానీ 40 ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఆ ధైర్యం ఎందుకు లేదు అని ప్రశ్నించారు. కేవలం నారా లోకేష్‌ను కాపాడుకోవడానికే సిబిఐ విచారణకు వెనుకాడుతున్నారు

**పారదర్శకతకు వైఎస్ జగన్ పాలనే నిదర్శనం**

వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పారదర్శకంగా 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశారని, ఎలాంటి లీకేజీలు, అవకతవకలకు తావులేకుండా నియామకాలు చేపట్టారని స్పష్టం చేశారు. కేవలం 16 వేల పోస్టులను కూడా పారదర్శకంగా భర్తీ చేయలేక కూటమి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.

# సిరిసిల్ల ప్రజల సమస్యలు పరిష్కరించడం లో తెరాస కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలం

## బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం





**సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు 8 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

సిరిసిల్ల ప్రజల సమస్యలు పరిష్కరించడం లో గత తెరాస ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బహుజన్ సమాజ్ పార్టీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు సిరిసిల్ల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు కొమ్మాట అశోక్ అధ్యక్షతన సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని ఓ కళ్యాణ్ మండపం లో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కమిటీ లను అసెంబ్లీ కమిటీ లను రివ్యూ చేసినారు. అనంతరం సమావేశం చోటికి అనేక మంది మహిళలు తమ గోడు వెళ్లబోసుకున్నారు కాలు విరిగి గత పదహారు ఏండ్లుగా బాద పడుతుంటే ఇప్పటి వరకు పెన్షన్ వస్తలేదని ఒక మహిళ , ఇప్పటి వరకు స్వంత ఇల్లు లేదని మరికొందరు పిల్లలకు సరైన చదువులు కూడ లేవని మరికొందరు తమ గోడును వెళ్లబోసుకున్నారు. కాంగ్రెస్ వాళ్లకు , బిఆర్ ఎస్ వాళ్లకు మా సమస్యలు చెపితే పట్టించుకునే పరిస్థితిలో లొ లేరని ప్రజలన్నారు. పేద ప్రజల కష్టాలు తీరుస్తాడని నమ్మి ఓట్లు వేస్తే పేద తల్లుల పిల్లలను మంత్రి గా ఉన్నపుడు తర్డ్ డిగ్రీ చేపించి కొట్టి చంపిన మర హంతకుడు కెటిఆర్ అని నిషాని రామచంద్రం అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించకపోతే , అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వకపోతే స్థానిక ఎమ్మెల్యేను , అధికార పార్టీ మంత్రులను సిరిసిల్ల లో తిరుగనీయమని హెచ్చరించారు. పార్టీ కోసం కష్టపడే వారికి ఎప్పుడు గుర్తింపు గౌరవం దక్కుతుందని నిషాని అన్నారు. అందుకో ఈ రోజు బూర మమత ని ఘనం గా శాలువా తో సత్కరించారు. అంతకుముందు జిల్లా కమిటీ వారు నిషాని రామచంద్రం గారిని పల్లె ప్రశాంత్ గౌడ్ గారిని , అక్కి బాలకిషన్ గారిని మరియూ కొమ్మాట అశోక్ గారిని జిల్లా ఉపాధ్యక్షులు మంచికట్ల రమేష్ సిరిసిల్ల అసెంబ్లీ ఇంచార్జ్ బోగ కనుకయ్యలు ముగ్గురు నాయకులకు సన్మానం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ ఇంచార్జ్ పల్లే ప్రశాంత్ గౌడ్ పార్లమెంటు ఇంచార్జ్ విశిష్ట అతిథిగా అక్కి బాలకిషన్ లు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మంచికట్ల రమేష్ , జిల్లా కార్యవర్గ సబ్యు లు అంజనేయులు , సిరిసిల్ల అసెంబ్లీ ఇంచార్జి బోగ కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనుల ఆరోగ్యానికి భూక్య జంపన్న భరోసా..

## లక్ష్మీపురంలో ఉచిత వైద్య శిబిరం.. వందలాది మందికి పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ

**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 8**

గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న చేపడుతున్న సేవా కార్యక్రమాలకు మరోసారి విశేష స్పందన లభించింది. గోవిందరావుపేట మండలం లక్ష్మీపురం గ్రామంలో శనివారం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. లక్ష్మీపురంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో డాక్టర్ బోట్ల ప్రవీణ్ గారి నేతృత్వంలో డాక్టర్ కావ్య, ఎండి సలీం, వైద్యులు రక్తపోటు, మధుమేహం తదితర పరీక్షలు నిర్వహించి రోగులకు అవసరమైన వైద్య సూచనలు అందించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాకాలంలో



గిరిజనులు ఎక్కువగా వ్యాధుల బారిన పడుతున్న నేపథ్యంలో వారి ఆరోగ్య రక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అందేలా కృషి చేయడం నా బాధ్యత. ప్రతి గ్రామపంచాయతీలో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామీణ, గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాను" అని స్పష్టం చేశారు. శిబిరానికి హాజరైన గ్రామస్తులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్న భూక్య జంపన్నను అభినందించారు. ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ ద్వారా ఎంతో ప్రయోజనం కలిగిందని, ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించాలని కోరారు. గిరిజన ప్రాంత ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా భూక్య జంపన్న చేపడుతున్న సేవా కార్యక్రమాలు స్థానిక ప్రజల్లో మంచి ఆదరణ పొందుతున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బోధం ముత్తయ్య , గ్రామ పెద్ద గాంధర్ల బాబు , సర్పంచ్ లకావత్ జుమ్మిలాల్ , గ్రామ పార్టీ అధ్యక్షులు జల్లెల కొమరయ్య , ఎండి అబ్దుల్ అజీజ్,గాంధర్ల మోహన్ , ఈక రామారావు , సల్లూరి రామకృష్ణ , గాంధర్ల వెంకటేష్ , గజ్జి కొమురయ్య , మాజీ మండల పార్టీ అధ్యక్షుడు లకావత్ నరసింహ , గజ్జి ఎలేందర్ , వార్డు మెంబర్ బక్క సరిత , భూక్య దేశోజి , పెట్టి రాజు, బాదావత్ రాజ్ కుమార్ , అజ్మీర బిక్కు నాయక్ , లకావత్ ప్రతాప్ , శంకర్ , వీరమల్లు హాస్పిటల్ పిఆర్ఓ సలీం , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ విశ్వశాంతి పాఠశాలలో "వరల్డ్ అబాకస్ డే"

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్

**రాయికల్ మండలం ఆగష్టు,08( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో "వరల్డ్ అబాకస్ డే" ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థినీవిద్యార్థులు అందరూ అబాకాస్ డే సందర్భంగా అబాకస్ కు సంబంధించిన మ్యాథ్స్ ఆక్టివిటీస్ చేస్తూ ఎంతో ఆస్వాదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్ మాట్లాడుతూ అబాకస్ అనేది అంకగణిత లెక్కలు చేయడానికి ఉపయోగించే పురాతన గణన సాధనం (దీనిని తెలుగులో 'పూసలపాటీ' అంటారు). ఇది ఒక చట్రంపై తీగలు మరియు పూసలను కలిగి ఉంటుంది. పిల్లల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి మరియు గణిత నైపుణ్యాలను పెంచడానికి ఇది సహాయపడుతుంది. ప్రపంచంలోని మొట్టమొదటి కాలిక్యులేటర్లలో ఒకటిగా పరిగణించబడుతుంది. చట్రంపై పూసలను కదిలించడం ద్వారా కూడికలు, తీసివేతలు, గుణకారాలు మరియు భాగాహారాలు సులభంగా చేయవచ్చు. ఇది పిల్లల మెదడు పనితీరును వేగవంతం చేసి, మౌఖిక లెక్కలు (మెంటల్



మాథ్స్ ) చేసే సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, రజిత, సంజన, ఇందుజ, మంజుల, స్రవంతి, కవిత ,సాయి హర్ష, దీపిక,శివాని, సౌజన్య ,కళ్యాణి,మాలతి,అహల్య,గాయత్రి,గీత రాణి, ప్రవళిక,కావ్య,ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.




# రాయికల్ ప్రగతి పాఠశాల బోనాల జాతరతో దద్దరిల్లిన పట్టణం








**రాయికల్ మండలం ఆగస్టు,08 ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణములో తెలంగాణ పల్లె సంస్కృతి పరిమళించింది.. జానపద కళారూపాలు కనువిందు చేశాయి.. బోనాల సందడితో రాయికల్ పురవీధులు మార్మోగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తిభావాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 'ప్రగతి బోనాల జాతర'ను శనివారం ఘనంగా నిర్వహించారు.

విద్యార్థుల సంప్రదాయ వేషధారణలు, జోగినిపోతురాజుల విన్యాసాలు, నృత్యాలు, కోలాటాలు, నవదుర్గల వేషధారణలతో సాగిన శోభాయాత్ర పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ప్రగతి ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన శోభాయాత్ర శివాజీ బొమ్మ,పాత బస్టాండ్, మార్కెట్ వీధుల మీదుగా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో పాల్గొనగా.. జోగిని, పోతురాజుల విన్యాసాలు, కోలాటం, యోగ్‌చాప్, నవదుర్గల వేషధారణలు శోభాయాత్రకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. శోభాయాత్రలో ప్రత్యేకంగా రూపొందించిన బోనాల శకటం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తిభావాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల నృత్యాలు, జానపద కళారూపాల ప్రదర్శనలతో పురవీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది.

శోభాయాత్ర పోచమ్మ దేవాలయానికి చేరుకున్న అనంతరం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు అమ్మవారికి బోనాలు, ఒడి బియ్యం సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు కేవలం పుస్తక విజ్ఞానం అందించడం మాత్రమే కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, జానపద కళారూపాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మన పండుగలు మన సంస్కృతికి ప్రతిరూపాలని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులు తెలుసుకుని, భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతోనే 'ప్రగతి బోనాల జాతర' నిర్వహించినట్లు తెలిపారు. బోనాల జాతర సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీశాయి. జోగిని, పోతురాజుల విన్యాసాలు, నవదుర్గల వేషధారణ, కోలాటం, నృత్యాలు, యోగ్‌చాప్ ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థుల ఉత్సాహం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ప్రగతి బోనాల జాతర విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ , కరస్పాండెంట్ జయశ్రీ, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోల్ నియోజకవర్గం నూతనంగా ఎన్నికైన కమిటీ మెంబర్స్ కు టీ వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు

**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 8**



సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం నూతనంగా ఎన్నికైన కమిటీ మెంబర్స్ కు టీ వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబకమిటీ సభ్యులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కమిటీలో సంగారెడ్డి జిల్లా టీ వై జె ఎఫ్ కోశాధికారి ఎస్ రవీందర్ సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ జెల్ల భాగయ్య ఆందోల్ నియోజకవర్గము అధ్యక్షులు ఎం బుచ్చయ్య అందోల్ నియోజకవర్గం కోశాధికారి దేవుని గల్లా దుర్గయ్య ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# స్మార్ట్ రేషన్ కార్డు లతో 14 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలి

## బి ఆర్ ఎస్ రాష్ట్ర మైనారిటీ నేత మహ్మద్ సాధిఖ్ డిమాండ్.,

**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 8**



స్మార్ట్ రేషన్ కార్డులతో పాటు రేషన్ ద్వారా 14 రకాల నిత్యవసర సరుకుల ను రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరా శాఖ ద్వారా అందించాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర మైనారిటీ నేత మహ్మద్ సాధిఖ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్మార్ట్ రేషన్ కార్డు లు 15 ఆగష్టు నుండి ప్రభుత్వం అందించనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో అర్హులైన ప్రతి కుటుంబానికి కార్డు లు అందించాలని కోరారు. గత ప్రభుత్వం రేషన్ కార్డు అందించింది అని దాని స్థానం లో కాంగ్రెస్ ప్రభుత్వం తన మార్క్ ఉండాలని తలంచి పాత రేషన్ కార్డు స్థానంలో స్మార్ట్ రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. కేవల స్మార్ట్ రేషన్ కార్డు ఇస్తే సరి పోదని దాని కి బదులు మార్పు ఉండాలి కదా అందుకు గాను స్మార్ట్ రేషన్ కార్డు తో 14 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలని సూచించారు. రేషన్ కార్డు తో బాటు కొత్త దనం ఉండాలని,దానికి బీద వారు హర్షిషతారని అన్నారు. ప్రస్తుతం కుటుంబం లో రేషన్ కార్డు పై ఒకొక్కరికి 6 కిలోల బియ్యం మాత్రమే అందుతుంది అని, సాధిఖ్ పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు ఒకక్కరికి 6 కిలోల బియ్యం తో బాటు నిత్యావసర సరుకులు కంది పప్పు, వంట నూనె, కారం, పసుపు, గోధుమ పిండి, తదితర మొత్తం 14 రకాల నిత్యావసర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా పంపిణి చేయాలనీ కోరారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే అమలు చేసి, ఆగష్టు 15 నుంచే పేదలకు సరుకులు అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి రేషన్ కార్డు లపై బియ్యం తో బాటు నిత్యావసర సరుకులు అందించారాని, అప్పుడు ఈ విధానం దేశ వ్యాప్తంగా చర్చ జరిగిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రం లో సాధ్యం అయినప్పుడు స్వరాష్ట్రం తెలంగాణ లో ఎందుకు సాధ్యం కాదని సాధిఖ్ సూటిగా ప్రశ్నించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ మంది కూలి నాలి చేసే బీద వారు ఉంటారని, వారికీ కొంత మేరా బియ్యం తో బాటు నిత్యావసర సరుకులు అందజేస్తే సబబుగ ఉంటుంది అని అన్నారు.

# డాక్టర్ కొమురవెల్లి రాజేందర్ మృతి పట్ల రాయికల్ మండలం ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్ల సంతాపం

**రాయికల్ మండలం ఆగస్టు,08( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన డాక్టర్ కొమురవెల్లి రాజేందర్ నిన్న రాత్రి హైదరాబాదులో మరణించారు ఈ వార్త తెలియాగానే ఆర్.ఎం.పి పిఎంపి డాక్టర్లు సమావేశమై మన సంఘ సభ్యులు రాజేందర్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెలిమెల మల్లేశం ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్ కోశాధికారి మహ్మద్ సమీర్ గౌరవ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ గౌరవ సలహాదారులు గంగాధర్ పిప్పోజీ మహేందర్ బాబు సభ్యులు మామిడాల రాజేష్ ఆడెపు మహేష్ నరేష్ మండళోజి శ్రీనివాస్ రవి శ్రీధర్ ఎదుల తదితరులు పాల్గొన్నారు

# "కవిత శ్రీ" ఇటిక్యాల్ గ్రామీణ వైద్యులు డాక్టర్ కొమురవేల్లి రాజేందర్ మరణం పట్ల పలువురు సంతాపం

**రాయికల్ మండలం ఆగస్టు,08( రిపబ్లిక్ న్యూస్)**



కవితా శ్రీ' గ్రామీణ వైద్యులు డాక్టర్ కొమురవెల్లి రాజేందర్ హైదరాబాద్ హాస్పిటల్ లో చనిపోయినారు నిమోనియా వచ్చి రెండు మూడు రోజుల అక్కడ అడ్మిట్ అయినట్టు తెలిసిశీది ఆయన మృతి పట్ల ఇటిక్యాల గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన కవిత శ్రీ ఉదయం జర్నలిస్టు డాక్టర్ కొమురవెల్లి రాజేందర్ నిన్న హైదరాబాదు ఆసుపత్రిలో చనిపోయారు ఆయన మృతి పట్ల జగిత్యాల డాక్టర్ భీమనాతి శంకర్ గారు,దాసరి శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ మాజీ సర్పంచ్లు కుంట గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి,మరిపెల్లి నారాయణ, సామళ్ళ వేణు,సర్పంచ్ నీరేటి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు సోమనారాయణరెడ్డి, రొట్టె శ్రీధర్, సోమ రాజిరెడ్డి, డాక్టర్ సీ ఏచ్ రఘునాథ్, కొల్లూరు వేణు, మొహన్ రావు పేట్ శ్రీనువాస్, రాయికల్ నుండి మాజీ సింగల్ అధ్యక్షుడు డాక్టర్ గన్నవరం ప్రభాకర్, వెంకటరమణ మెడికల్ అధినేతలు బుడికే గంగన్న, రాజశేఖర్, ఇల్లందుల గంగాధర్, శ్రీనివాస్, శ్రీధర్,నాగేందర్, గట్టు వెంకట నరసయ్య,లక్ష్మీ నరసయ్య, రాజనర్సయ్య, రమేష్ నర్సయ్య, డాక్టర్ నరేష్, ముమ్మడి అశోక్, తిప్పర్తి పుల్లయ్య, రుద్రంగి నుండి రాజన్నర్సయ్య,బకాలశ్రీనివాస్,గట్ల శ్రీనివాస్, కట్టెకోల గంగారాజం, తిరుమల శాంతారామ్, ఆకుల రమేష్ లు సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఇటిక్యాల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నయి

# పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించనున్న కేసీఆర్

## - నల్లబెల్లికి వెళ్లనున్న బీఆర్ఎస్ అధినేత.. - కుటుంబ సభ్యులకు పరామర్శ

**ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టేట్ ఇంచార్జ్ ఆగస్టు 8**



ఇటీవల మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రేపు పరామర్శించనున్నారు. ఈ మేరకు నర్సంపేట నియోజకవర్గంలోని పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామమైన నల్లబెల్లికి కేసీఆర్ వెళ్లనున్నారు. కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు, కుటుంబానికి ధైర్యం చెప్పనున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి బీఆర్ఎస్ ఉద్యమ ప్రస్థానంలో కీలకంగా పనిచేసిన నాయకుడిగా, పార్టీకి అంకితభావంతో సేవలందించిన నేతగా పార్టీ శ్రేణులు గుర్తుచేసుకుంటున్నాయి. ఆయన మృతితో నర్సంపేట నియోజకవర్గంతో పాటు బీఆర్ఎస్ శ్రేణుల్లో విషాదం నెలకొంది.

# సున్నిపెంట ఆక్రమణలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

**కేటగిరీల వారీగా ఆక్రమణల వివరాలను పక్కాగా పరిశీలించండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 08 (రిపబ్లిక్ న్యూస్):**
సున్నిపెంటలోని ఆక్రమణలకు సంబంధించిన అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌తో కలిసి సున్నిపెంటలోని ఆక్రమణలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్డీఓ వెంకట శివ ల్యాండ్ అండ్ సర్వే ఎడి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, సున్నిపెంట పరిధిలోని ఆక్రమణలకు సంబంధించి అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులు, భూ సర్వే వివరాలను ఆధారంగా తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆక్రమణలకు సంబంధించి ఎంతమంది ఉన్నారు, వారిలో అనుమతులు ఉన్నవారు ఎంతమంది, అనుమతులు లేకుండా ఉన్నవారు ఎంతమంది అనే వివరాలను కేటగిరీల వారీగా నమోదు చేసి నివేదిక రూపొందించాలన్నారు. అలాగే ఏ పీ ఎల్, బిపిఎల్ కుటుంబాల సంఖ్య, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నవారు, పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు, గతంలో ఎవరికైనా పట్టాలు జారీ చేశారా లేదా అనే అంశాలను కూడా పరిశీలించి డేటాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గతంలో జరిగిన పరిశీలనలు, సంబంధిత కేసులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కోర్టు కేసుల పరిధి, అందుబాటులో ఉన్న రికార్డులు, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గతంలో జరిగిన సమీక్ష సమావేశాల మేరకు చేపట్టిన డేటా సెగ్రిగేషన్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా రికార్డులను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అదేవిధంగా మిగిలిన ఆక్రమణలకు సంబంధించి వాటి స్వభావం, అర్హతలు, అందుబాటులో ఉన్న ప్రభుత్వ నిబంధనలు తదితర అంశాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరణకు (రెగ్యులరైజేషన్) అవకాశం ఉన్న అంశాలను స్పష్టంగా గుర్తించాలని కలెక్టర్ సూచించారు. అలాగే హైకోర్టులో కొనసాగుతున్న కేసుకు సంబంధించి ప్రభుత్వం తరఫున సమర్పించాల్సిన కౌంటర్ అఫిడవిట్‌కు అవసరమైన వాస్తవ వివరాలను సంబంధిత రికార్డుల ఆధారంగా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, సర్వే శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైల జలాశయం నుంచి వచ్చే నీరు కేవలం తాగునీటి అవసరాలకే

**మూడు రిజర్వాయర్లకు నీటి నింపుదల తాగునీటి కోసమే**

**తాగునీటికి తొలి ప్రాధాన్యత...**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 08 (రిపబ్లిక్ న్యూస్):**
శ్రీశైలం జలాశయం నుంచి జిల్లాకు రానున్న నీటిని కేవలం తాగునీటి అవసరాల కోసమే వినియోగించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. శ్రీశైలం నుంచి వచ్చే నీటితో జిల్లాలోని మూడు రిజర్వాయర్లను తాగునీటి అవసరాల మేరకే నింపనున్నట్లు తెలిపారు. ప్రస్తుత జలాశయాల్లోని నీటి నిల్వలు, అందుబాటులో ఉన్న నీటి పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకుని సాగునీటికి లేదా పంటలకు నీటిని అందించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ప్రస్తుత నీటి లభ్యతను రైతులు, ప్రజలు అర్థం చేసుకుని సహకరించాలని కలెక్టర్ కోరారు. రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, పంటల మార్పిడి విధానాన్ని ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తక్కువ నీటి లభ్యత పరిస్థితుల్లో రైతులను ప్రకృతి వ్యవసాయం, పిఎండిఎస్ వైపు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ప్రాంతానికి అనుకూలమైన పంటల ఎంపికపై రైతులకు శాస్త్రీయ సూచనలు, సాంకేతిక సహకారం అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

**'రైతన్నా నీకోసం - ఎల్‌నినో కాంబ్యాట్' ద్వారా అవగాహన**

'రైతన్నా నీకోసం - ఎల్‌నినో కాంబ్యాట్' కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ పంటలు, నీటి పొదుపు, తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగుపై ప్రతి రైతుకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాలు, వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా నిరంతరం సలహాలు, సూచనలు అందించాలన్నారు. జిల్లాలోని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడమే ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని కలెక్టర్ స్పష్టం చేశారు. శ్రీశైలం నుంచి వచ్చే నీటిని సాగునీటికి కాకుండా కేవలం తాగునీటి అవసరాలకే వినియోగించనున్నందున ప్రజలు, రైతులు నీటిని పొదుపుగా వినియోగించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ప్రణాళికతో నీటి నిర్వహణ చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# మనల్ని మనం మార్చుకుందాం - దేశాన్ని అభివృద్ధి చేద్దాం.





**నంద్యాల ఆగస్టు 8 (రిపబ్లిక్ న్యూస్) :**
సూర్య సేన ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమాజ క్షేమానికి తోడ్పడే పంచరత్నాలలో భాగంగా ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి, పర్యావరణ పరిరక్షణ అమలు చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాము. పై పంచరత్నాలు అమలు చేస్తే ప్రజలకు ఎంత ప్రయోజనమో తెలియజేయడానికి, ప్రజల్లో చైతన్యం నింపడానికి ఈరోజు నుంచి 36వ వార్డులో కరపత్రాలను పంచుతున్నామన్నారు. ఈ సందర్భంగా సూర్య సేన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దేరేంగుల చంద్రశేఖర్ మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలు తాము సంపాదించే సంపాదనలో అధిక భాగం విద్య వైద్యానికి ఖర్చు చేస్తున్నారు. దిగువ మధ్యతరగతి ప్రజలు తమ సంపాదన సరిపోక అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి మరి విద్యా వైద్యానికి ఖర్చు చేస్తున్నారు. తెచ్చిన అప్పులు కట్టలేక, కుటుంబ భారాన్ని మోయలేక చాలామంది ప్రజలు దీనావస్థలో తమ జీవనం సాగిస్తున్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఇకనైనా ప్రభుత్వం అరకొర సదుపాయాలతో విద్యా వైద్యం అందించడం కాకుండా కార్పొరేట్ స్థాయి తరహాలో ఉచితంగా ప్రజలకు అందించాలని కోరుతున్నాము. దేశానికి రైతు వెన్నెముకని గొప్పగా చెప్పుకోవడం కాదు ముందు వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వారిని అప్పుల పాలు కాకుండా చూడాలని ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు తెలియజేస్తున్నాము. మీరు రైతులకు న్యాయం చేయకపోతే ప్రజలతో విద్యార్థులతో కలిసి ఉద్యమించడానికి అయినా మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాము

భారతదేశంలో యువత ఎక్కువగా ఉన్నారని గొప్పగా చెప్పుకోవడం కాదు వారి అభ్యున్నతికి కృషి చేయాలి. నిరుద్యోగుల్ని సోమరిపోతులుగా తయారు చేసే పథకాలు కాకుండా వారి విద్యార్హతకు తగిన ఉద్యోగాలు కల్పించేలా చూడాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాము. విద్యార్థులలో నిరాశ నిస్పృహ దరి చేరకముందే ప్రభుత్వాలు మేలుకొని వారికి అవకాశాలు కల్పించాలని కోరుతున్నాము

మనం ఎంత సంపాదించినా ఎంతటి ఉన్నత స్థితిలో ఉన్న ప్రకృతిని కాపాడుకోలేక పోతే ఏదో ఒక రోజు మన జీవితం అస్తవ్యస్తమవుతుంది. ఉన్న చెట్లని నరికి వేస్తూ, ప్లాస్టిక్ వస్తువులను విపరీతంగా వాడుతూ ప్రకృతిని నాశనం చేస్తూ మన గొయ్యి మనమే తవ్వుకుంటున్నాం. ప్లాస్టిక్ ని విపరీతంగా వాడటం వలన క్యాన్సర్ బాధితులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. చెట్లను నరికి వేయడం వలన ఉష్ణోగ్రతలు పెరిగి వర్షాలు కురవక ప్రజలు విలవిలలాడుతున్నారు. ఇకనైనా ప్రభుత్వాలు మొద్దు నిద్రను వీడి పర్యావరణం పై దృష్టి పెట్టాలని కోరుతున్నాము: ఏదో జరగాలని ఎదురుచూస్తూ కూర్చుంటే ఓటమి తథ్యం. ఏది చేయాలో నిర్ణయించుకొని ముందుకు సాగితే గెలుపు సాధ్యం. రా.. కదలిరా.. పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప. జైహింద్ జై భారత్, అని నినాదరించారు

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సంజీవ, మధు, ఈశ్వర్, అశోక్, రమేష్ రెడ్డి, పార్థసారథి, విజయ్ కుమార్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా ఎన్నికైన డాక్టర్ రవి కృష్ణ ను అభినందించిన వివిధ సంస్థలు.

**..డాక్టర్ రవి కృష్ణ ను సత్కరించిన లయన్స్ క్లబ్, కళారాధన,నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల జిల్లా చిన్న వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ప్రతినిధులు.**

**నంద్యాల ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
కళారాధన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల జిల్లా చిన్న వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు,గత 30 సంవత్సరాలుగా నంద్యాల లయన్స్ క్లబ్ ద్వారా విస్తృత సేవలు అందిస్తున్న డాక్టర్ గుర్రాల రవికృష్ణ అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ డిస్ట్రిక్ట్ 316 జె వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా గత వారం బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కళారాధన, లయన్స్ క్లబ్,నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల జిల్లా చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ప్రతినిధులు స్థానిక కళారాధన, దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా సేవలు విస్తృతం చేస్తామని, కళారాధన సాంస్కృతిక కార్యక్రమాలు, దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని, చిన్న వీధి వ్యాపారస్తుల ఉపాధి రక్షణ కోసం సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందీప్,మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్, జోన్ చైర్మన్ సోమేశుల నాగరాజు, ఉపాధ్యక్షులు పోసినసుబ్బారావు,కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి, ప్రముఖ నాటక, సినీ, టీవీ నటులు ఎస్.ఆర్.ఎస్. ప్రసాద్, కార్యదర్శి డి. సి. పి. శర్మ, కార్యవర్గ సభ్యులు శివరామిరెడ్డి, రామయ్య, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య, కార్యదర్శి రామలింగం, హనీఫ్ ఖాన్, వెంకటరావు,నంద్యాల జిల్లా చిన్న వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషా , కార్యదర్శి మహేష్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



డాక్టర్ రవి కృష్ణను సత్కరిస్తున్న నంద్యాల చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ప్రతినిధులు.

# గిరిజన పాఠశాలలు, గ్రామాల్లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించాలి**






**నంద్యాల బ్యూరో, ఆగస్టు 08 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 09వ తేదీన నంద్యాల జిల్లాలోని అన్ని గిరిజన పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు, గిరిజన గ్రామాల్లో పండుగ వాతావరణంలో ఘనంగా వేడుకలు నిర్వహించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జూమ్ సమావేశం నిర్వహించి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, వసతి గృహాల వార్డెన్లకు పలు సూచనలు చేశారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానం ప్రతిబింబించేలా కార్యక్రమాలను రూపొందించి విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు మరియు గిరిజన గ్రామాల్లో విద్యార్థులు, యువత, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాలను ఉత్సాహభరితంగా నిర్వహించాలని తెలిపారు. గిరిజనుల వారసత్వాన్ని, వారి ప్రత్యేక సంస్కృతిని భావితరాలకు పరిచయం చేసే విధంగా కార్యక్రమాలు ఉండాలని పేర్కొన్నారు. అలాగే, ఆగస్టు 09న నిర్వహించనున్న జిల్లా స్థాయి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు నంద్యాల జిల్లా పరిధిలోని గిరిజన సంఘాల నాయకులు, ప్రతినిధులు, గిరిజన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోరారు.

# చలో విజయవాడ కార్యక్రమానికి నంద్యాల వార్డు సెక్రెటరీల సంఘం భారీ మద్దతు



**నంద్యాల, ఆగస్టు 08 (రిపబ్లిక్ న్యూస్):**సచివాలయ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన "చలో విజయవాడ" కార్యక్రమానికి మద్దతుగా నంద్యాల వార్డు సెక్రెటరీస్ అసోసియేషన్‌కు చెందిన సుమారు 150 మంది సభ్యులు భారీ సంఖ్యలో విజయవాడకు తరలివెళ్లారు. సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఈ కార్యక్రమం ద్వారా డిమాండ్ చేశారు. ముఖ్యంగా రెండు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ పూర్తయిన అనంతరం అదనంగా పనిచేసిన 9 నెలల కాలానికి సంబంధించిన జీతభత్యాల వ్యత్యాసాలను చెల్లించడం, నోషనల్ ఇంక్రిమెంట్ల మంజూరు, ఏ ఏ ఎస్ సదుపాయం కల్పించడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా సచివాలయ ఉద్యోగులకు స్పష్టమైన, సరైన జాబ్ చార్ట్ రూపొందించి, నిర్దిష్ట శాఖల కేటాయింపు చేయాలని, ఉద్యోగుల ప్రమోషన్ చానల్‌ను నిర్ధారించాలని, సీనియారిటీ జాబితాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆరు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని కోరారు.ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులపై అదనంగా మోపబడుతున్న వాలంటీర్ సంబంధిత విధులను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. నిరంతర పని ఒత్తిడి కారణంగా విధి నిర్వహణలో అశువులు బాసిన ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే సచివాలయ ఉద్యోగులు మరియు వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందేలా (ఈ ఈహెచ్ ఎస్)ను మరింత పటిష్టం చేసి, నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సచివాలయ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వార్డు సెక్రటరీల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని నంద్యాల వార్డు సెక్రటరీస్ అసోసియేషన్ నాయకులు కోరారు. అధ్యక్షులు కె. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం. సంపత్ కుమార్ నాయకులు, గురు స్వామి, ఈశ్వరయ్య, దస్తగిరి, జైనుల్లా, ప్రభావతి, యగ్నేష్, రమణారావు, మురళి తదితరులు పాల్గొన్నారుదు

# శ్రీ గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ నందు అట్టహాసంగా జాతీయ చేనేత& హస్తకళల దినోత్సవం




**నంద్యాల ఆగస్టు 8( రిపబ్లిక్ న్యూస్) :**
బాబా నగర్ నందు గల శ్రీ గురు రాజ ఇంటర్నేషనల్ స్కూల్ ఓపెన్ ఆడిటోరియం నందు జాతీయ చేనేత &హస్తకళల దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేనేత వస్త్రాలను ధరించి మన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే రీతిలో విద్యార్థుల ర్యాంప్ వాక్ ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకున్నది . జాతిపిత మహాత్మా గాంధీజీ నూలు ఉడికే రాట్నం సన్నివేశాలు విద్యార్థులను ఆలోచింపజేశాయి. కాగితములు మరియు వ్యర్థ పదార్థాలతో కూడిన హస్తకళల ప్రదర్శన అబ్బురపరిచినది. చిన్నారులు వివిధ రకాల ఆకృతులతో కూడిన వస్తువులు చాలా చక్కగా తయారు చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో మన సంస్కృతి సంప్రదాయాల పట్ల ఆసక్తి కలుగుతుంది ఈ గొప్ప వారసత్వాన్ని జరుపుకోవడం ఆనందదాయకం. దాగి ఉన్న సృజనాత్మక కళలను వెలికి చేయడానికి దోహదపడతాయని విద్యార్థులు తెలిపారు. హస్తకళల ప్రదర్శన యందు అత్యుత్తమ కనబరిచిన చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com